VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
EDUCATION IN AUSTRALIA
AAERI MEMBER
QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 306, పేజీలు - 08

శనివారం, ఫిబ్రవరి 17, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


MAHESH KUMAR KOVURY CELL 9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

## అసెంబ్లీలో సైడ్ అయిపోతున్న బీజేపీ

### - కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ నడుస్తుందా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో భారతీయ జనతా పార్టీ మెల్లగా సైడ్ ట్రాక్ పడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య హెూరాహెూరీ పోరు సాగుతోంది. లోక్ సభ ఎన్నికలు దగ్గర పడటంతో బీఆర్ఎస్ రేసులోకి వచ్చేందుకు అన్ని అస్త్రాలను ప్రయోగిస్తోంది. ఆ పార్టీకి గట్టి కౌంటర్ ఇచ్చేందుకు అధికార పార్టీ అదే దూకుడు ప్రయోగిస్తోంది. ఈ క్రమంలో బీజేపీ వెనుకబడిపోతున్న సూచనలు కనిపిస్తున్నాయి. కృష్ణా ప్రాజెక్టులు, కాళేశ్వరం విషయంలో బీజేపీ తన వాదనను సమర్థంగా వినిపించలేకపోయింది. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే సమరం సాగుతోందన్న అభిప్రాయం వినిపించడం ప్రారంభమయింది.

#### అసెంబ్లీలో ప్రాజెక్టుల సమయం - బీజేపీ ఎక్కడ.?

అసెంబ్లీలో కృష్ణా ప్రాజెక్టుల అప్పగింతపై యుద్ధం జరిగింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ హెూరాహెూరీ తలపడ్డాయి. ఎవరి వాదన వారు వినిపించారు. ఇందులో రాజకీయం ఉందా రాష్ట్ర ప్రయోజనాలు ఉన్నాయా అన్న సంగతి తర్వాత కానీ అసలు విషయం రెండు పార్టీలు కలిసి బీజేపీ గురించి ప్రజలు ఆలోచించకుండా చేశాయి. కృష్ణా ప్రాజెక్టులు అప్పగించడం లేదా ఉంచుకోవడం రెండింటిలో దేన్నీ తమ విధానంగా చెప్పలేని పరిస్థితిలో బీజేపీ పడిపోయింది. ఈ వ్యవహారంలో బీజేపీ ఆటలో అరటిపండుగా మారింది. ఇది బీజేపీకి పార్లమెంట్ ఎన్నికలకు ముందు తీర్చలేని సమస్యే. ఆ పార్టీ తరపున అసెంబ్లీలో మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు. కానీ ఏపీ నీళ్లు తీసుకెళ్తూంటే.. బీఆర్ఎస్ సైలెంట్ గా ఉందన్న పాతన వాదనే వినిపించారు. కొత్త విషయలేం చెప్పలేదు. కృష్ణా ప్రాజెక్టుల అంశాన్ని గట్టిగా తమ పార్టీ తరపున సమర్థించుకోవడమో లేదా రెండు పార్టీలు కలిసి నాటకాలు ఆడుతున్నాయన్న సంగతిని కానీ గట్టిగా చెప్పలేకపోయారు.

#### ప్రాజెక్టులను కేంద్రం తీసుకుంటున్నా బీజేపీ సైలెంట్ గా ఉందన్న సందేశాన్ని ప్రజల్లోకి పంపిన బీఆర్ఎస్, కాంగ్రెస్

కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు కు ప్రాజెక్టులను అప్పగించిన వ్యవహారంపై అసెంబ్లీలో వాడివేడి చర్చ జరిగింది. ఈ చర్చ సారాంశం ఏమిటంటే కేంద్ర ప్రభుత్వమే ప్రాజెక్టులను బలవంతంగా తీసుకుంటూ తెలంగాణకు అన్యాయం చేస్తుందన్న సందేశం ఇవ్వడం. బీఆర్ఎస్ నేతలు అదే తరహా ప్రసంగాలు చేశారు. కాంగ్రెస్ నేతలూ అదే చెప్పారు. అయితే ఇక్కడ రాజకీయం ఏమిటంటే వీరి ప్రసంగాల్లో ఎక్కడా కేంద్రాన్ని తప్పు పట్టలేదు. కానీ అసలు విలన్ కేంద్రమేనన్న సంకేతాలను గట్టిగా పంపారు. కృష్ణా ప్రాజెక్టుల్ని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి అప్పగిస్తోందనేది బీఆర్ఎస్ ప్రధాన ఆరోపణ. తాము అప్పగించే ప్రశ్నే లేదని గతంలోనే అప్పగిస్తూ సంతకాలు చేశారని కాంగ్రెస్ వాదిస్తోంది. దీనిపై అసెంబ్లీలో వాడివేడి చర్చ. ఇందులోనే తాము ప్రాజెక్టులు అప్పగించబోమని తీర్మానం చేసింది కాంగ్రెస్, బీఆర్ఎస్ సమర్థించింది. మరి బీజేపీ ఎక్కడ.? రెండు విధాలుగా ఇరుక్కుపోయింది బీజేపీ అందుకే సైలెంట్ అయిపోయింది. రెండు పార్టీలు కలిసి పరస్పర యుద్ధం చేసుకుంటున్నట్లుగా షో చేసి బీజేపీని విలన్ గా ప్రజల ముందు పెట్టాయన్న అనుమానాలు బీజేపీ నేతలు పెరుగుతున్నాయి. అసెంబ్లీ యుద్ధం చూస్తే తెలంగాణలో రాజకీయం అంతా బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య జరుగుతోందని అనిపిస్తే అందులో తప్పేమీ లేదు. ఎందుకంటే ఈ విషయంలో బీజేపీ తన వాదన కూడా వినిపించడానికి ఆసక్తి చూపించలేకపోయింది. ఇద్దరూ నాటకాలు ఆడుతున్నారని అంటున్నా బీజేపీ గురించి పట్టించుకోకుండా గ్రౌండ్ లో ఉత్కంఠ భరిత యుద్ధం చేసేస్తున్నారు బీఆర్ఎస్, కాంగ్రెస్

#### మేడిగడ్డ టూర్ తర్వాత బీఆర్ఎస్‌తోనే బీజేపీ అనే విమర్శలకు చాన్స్

కేసీఆర్ నల్లగొండలో సభ పెడితే కాంగ్రెస్ మేడిగడ్డ టూర్ ఏర్పాటు చేసింది. ప్లాన్డ్ గా ఎమ్మెల్యేలందర్నీ తీసుకెళ్తామని చెప్పింది. అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఉన్న పార్టీల్లో కాంగ్రెస్, సీపీఐ, మజ్లిస్ పార్టీలు మేడిగడ్డకు వెళ్లాయి. బీఆర్ఎస్, బీజేపీ మాత్రమే వెళ్లలేదు. దీంతో ఆ రెండు పార్టీల మధ్య బంధం ఉందని కాంగ్రెస్ ప్రచారం చేస్తోంది. దీన్నిగట్టిగా తిప్పికొట్టలేని పరిస్థితుల్లో బీజేపీ పడిపోయింది. గతంలోనూ ఇలాంటి ప్రచారమే జరిగింది. అది బీజేపీకి నష్టం చేసింది.

#### బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే పోరాటం జరుగుతుందా.?

తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే ఏదో పోరాటం నడుస్తోందని రెండు పార్టీల మధ్యే యుద్ధం జరుగుతోందని అనిపించడానికి కృష్ణా ప్రాజెక్టులు, మేడిగడ్డతో పాటు ఇతర అంశాలతో రాజకీయం చేస్తున్నారని బీజేపీ అనుమానిస్తోంది. అసలు లేని వివాదాన్ని తెరపైకి తెచ్చి సభలు సమావేశాలు పెట్టుకుంటున్నారని ఇదంతా లోక్ సభ ఎన్నికల రాజకీయం అని గట్టిగా నమ్ముతోంది. కానీ కౌంటర్ ఇవ్వడానికి మాత్రం ఆ పార్టీకి సరైన అవకాశం వాయిస్ దొరకడం లేదు. కృష్ణా ప్రాజెక్టుల్ని తాము కాపాడుతున్నామంటే తాము కాపాడుతున్నామని బీఆర్ఎస్, కాంగ్రెస్ అసెంబ్లీ వేదికగా వాదించుకుంటున్నాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజు సాగర్ డ్యాంపై ఏం జరిగిందో అందరూ చూశారు. ప్రాజెక్టును ఆక్రమించుకున్న ఏపీ పోలీసులు బలవంతంగా గేట్లు కూడా ఎత్తేసుకున్నారు. ఇదంతా రాజకీయ వ్యూహంలో భాగమన్న అనుమానాలు ఉన్నాయి. ఇది రెండు రాష్ట్రాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడటానికి కారణం అయింది. మరోసారి అలా జరగకుండా కేంద్రం రక్షణ ఏర్పాటు చేసింది.

## కేజ్రీవాల్ విశ్వాస పరీక్ష

### - సీఎం సంచలన నిర్ణయం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ కేసులో విచారణ జరుపుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆ రాష్ట్ర సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ నేషనల్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు వరుసగా సమన్లు జారీ చేస్తోంది. అయితే ఈడీ ఇచ్చిన సమన్లు రాజకీయ ప్రేరేపితం అని ఆరోపిస్తున్న కేజ్రీవాల్ విచారణకు హాజరు కాకుండా

6లో

## మేడారం జాతరలో ఏఐ వినియోగం

### - పటిష్ట నిఘా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం మహాజాతరకు శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈసారి మేడారం మహా జాతరకు కోటిన్నర మంది భక్తజనం వస్తారని అంచనా వేస్తున్నారు అధికారులు. ఈ క్రమంలో మేడారం మహా జాతరకు వచ్చే భక్తుల కోసం సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఇక జాతరలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మెరుగైన సేవలను అందించడానికి పోలీస్ శాఖ సన్నద్ధమైంది. ఈసారి మేడారంలో మెరుగైన సేవలకోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సైతం ఉపయోగించనున్నారు. మేడారం మహా జాతరలో కృత్రిమ మేధ సహాయంతో మేడారం జాతర రద్దీ నియంత్రణ చేయాలని భావిస్తున్నారు. ఎంపిక చేసిన ప్రాంతాలలో ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రత్యేకమైన సాఫ్ట్వేర్ ను కెమెరాలలో ఇన్స్టాల్ చేసి కంట్రోల్ రూమ్ నుండి మానిటర్ చేస్తారు. సిబ్బందిని అప్రమత్తం చేయడానికి, రద్దీ నియంత్రణకు చర్యలు తీసుకోవడానికి కృత్రిమ మేధను

6లో

## కులగణన తీర్మానానికి తెలంగాణ అసెంబ్లీ ఆమోదం

### - కీలక ప్రకటన చేసిన స్పీకర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కులగణన తీర్మానానికి తెలంగాణ శాసనసభ శుక్రవారం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో సమగ్ర కులగణన, సామాజిక, ఆర్థిక ఇంటింటి సర్వేకు మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో తీర్మానం ప్రవేశపెట్టగా ప్రతిపక్ష బీఆర్ఎస్ దీన్ని స్వాగతిస్తూనే కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు, మంత్రులకు మధ్య వాడీ వేడీ వాదనలు సాగాయి. ఈ తీర్మానాన్ని స్వాగతిస్తున్నామని చట్టబద్ధత ఉంటేనే ఈ కార్యక్రమం ఫలవంతమవుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. న్యాయ విచారణ కమిషన్ వేయాలని బిల్లు కోసం అసెంబ్లీ సమావేశాలు పొడిగించాలని కోరారు. కులగణన కోసం బిల్లు తెస్తే తమ పార్టీ

6లో

## జనాభాలో అర శాతం ఉన్న వారికి బాధ ఉండొచ్చేమో

### - కులగణనతో బలహీన వర్గాలు బలోపేతం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీసీ కులగణన విషయంలో ఎలాంటి అపోహలొద్దని బలహీన వర్గాలను బలోపేతం చేయడమే తమ ఉద్దేశమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో బీసీ కులగణనపై శుక్రవారం అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై చర్చ సందర్భంగా ఈ విషయంలో ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదని అన్నారు. మంచి కార్యక్రమం

6లో

## నాణ్యమైన విద్య మన హక్కు అనేదే కొత్త నినాదం

### - ఎడెక్స్‌తో ఒప్పందం సందర్భంగా జగన్ కీలక వ్యాఖ్యలు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** 'రైట్ టు ఎడ్యుకేషన్' అనేది పాత నినాదమని పిల్లలకు నాణ్యమైన విద్య అనేది ఓ హక్కు అని సీఎం జగన్ అన్నారు. మన పిల్లలు ప్రపంచ స్థాయితో పోటీ పడాలని అప్పుడే భవిష్యత్తు మారుతుందని పునరుద్ఘాటించారు. శుక్రవారం ప్రముఖ విద్యా పోర్టల్ ఎడెక్స్ తో ఈ మేరకు ఒప్పందం చేసుకున్నారు. 'ఆంధ్రప్రదేశ్ చదువుల చరిత్రలో ఇదో సువర్ణ అధ్యాయం. ఈ దేశంలో ఉన్న వారితో కాదు మన పోటీ. ప్రపంచంతో మనం పోటీ

6లో



## ఎన్నికల వేళ చంద్రబాబు రాజశ్యామల యాగం

### - ఫలితాల కోసమేనా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలకు సమయం దగ్గర పడింది. ఈ సమయంలో అధికార ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల వ్యూహాలతో ముందుకు వెళుతున్నాయి. అంతేకాదు ఈ ఎన్నికలలో విజయం సాధించాలంటే అధికారాన్ని దక్కించుకోవాలంటే దేవుళ్ళ దయ కూడా కావాలని భావిస్తూ యజ్ఞయాగాలు సైతం చేస్తున్నారు. తాజాగా తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ బాటలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఉండవల్లిలోని నివాసంలో రాజ శ్యామల యాగం చేపట్టారు. శుక్రవారం నుండి మూడు రోజులపాటు పాటు చంద్రబాబు నాయుడు సతీసమేతంగా రాజశ్యామల శ్యామల యాగాన్ని చేయనున్నారు. ఇందులో భాగంగా

6లో

## గొర్రెల పంపిణీలో భారీ అవినీతి

### గొర్రెల పంపిణీపై కాగ్ రిపోర్ట్ - దిమ్మతిరిగే విషయాలు వెల్లడి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన ప్రాజెక్టు నిర్మాణాలు, అమలు చేసిన పథకాలపై కాగ్ నివేదిక విడుదల చేసింది. ఈ నివేదిక ఇప్పుడు అందరినీ విస్తుపోయేలా చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాగ్ ఇచ్చిన నివేదికను అసెంబ్లీలో రేవంత్ సర్కార్ ప్రవేశపెట్టగా అందులోనూ సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. కాగా కేసీఆర్ సర్కార్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకంపై కూడా కాగ్ విడుదల చేసిన రిపోర్టులో విస్తుపోయే విషయాలను పేర్కొంది. అయితే ఈ పథకం నిర్వాహణలో భారీగా అవకతవకలు జరిగినట్టు, పెద్ద ఎత్తున నిధులు పక్కదారి పట్టినట్టుగా తాజా నివేదికలో పేర్కొనటం గమనార్హం. ఈ పథకంలో భాగంగా ఒకే బైక్‌పై 126 గొర్రెలు తీసుకొచ్చినట్లు రికార్డుల్లో ఉన్నట్టు నివేదికలో కాగ్ పేర్కొంది. కారులో 168, అంబులెన్స్‌లో 84, ఆటోలో 126 గొర్రెలు రవాణా చేసినట్టు కాగ్ నివేదికలో తేలింది. అంబులెన్స్‌లో సైతం గొర్రెలు తరలించినట్లు రికార్డుల్లో తెలపడం విస్తుపోయేలా చేస్తోంది. కారు, బస్సులు, అంబులెన్సుల్లోనూ గొర్రెలు తీసుకెళ్లినట్లు రికార్డులు ఉండటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. జీవాలను కొనకుండానే కొన్నట్లుగా లెక్కలు చూపినట్లు కాగ్ నివేదిక స్పష్టం చేసింది. అంతేకాదు చనిపోయిన వారికి కూడా గొర్రెలు పంపిణీ చేసినట్లు రికార్డుల్లో ఉండటం గమనార్హం. చనిపోయిన తర్వాత 14 నుంచి 20 నెలల తర్వాత గొర్రెలు పంపిణీ చేసినట్టుగా రికార్డుల్లో ఉన్నట్టు నివేదిక పేర్కొంది.

## బీజేపీతో టచ్‌లో 8 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

### - బండి సంజయ్ కీలక ప్రకటన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** 8 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, 5మంది బీఆర్ఎస్ ఎంపీలు బీజేపీతో టచ్‌లో ఉన్నారని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ ఎన్డీఏలో జరుగుతోందని ఢిల్లీ నుంచి జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని ఇదంతా కేసీఆర్ ఆడుతున్న నాటకమని ఆయన అన్నారు. సాక్షాత్తు ప్రధాని మోడీనే వారి అవినీతిపై మాట్లాడారని బండి సంజయ్ పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడే కేసీఆర్‌ను ఎన్డీఏలో చేరుతామనీ అడిగితేనే చేర్చుకోలేదన్నారు. తెలంగాణలో మేము 17కి 17సీట్లు గెలుస్తామని దేశవ్యాప్తంగా 400

6లో

## అవినీతి చిట్టా దొరికింది, ఏ ఒక్కరినీ వదిలిపెట్టం

### - మంత్రి జూపల్లి స్ట్రాంగ్ వార్నింగ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలు, నిధుల దుర్వినియోగంపై కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలన్నీ వాస్తవమేనని తేలాయని ఇందుకు రాజ్యాంగబద్ధమైన సంస్థ కాగ్ ఇచ్చిన నివేదికే నిదర్శమని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో జరిగిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలో అవకతవకలను కాగ్ ఎత్తిచూపిందని తెలిపారు. ప్రాజెక్టు లక్ష్యాన్ని చేరుకోకపోగా ఖజానాపై పెనుభారం మోపిందని కాగ్ ఆక్షేపించిన విషయాన్ని మంత్రి గుర్తు

6లో

# టీఎన్జీవోస్ అన్ని శాఖల ధర్నా

## – హాజరైన సిటీ ప్రెసిడెంట్ కట్కూరి శ్రీకాంత్

హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ ) ఆల్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య, తెలంగాణ ఎన్జీవోస్ కేంద్ర సంఘం పిలుపు మేరకు దేశవ్యాప్తంగా మొత్తం మీద శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నాకు పిలుపునిచ్చారు.

**టీఎన్జీవోఎస్ ముఖ్యమైన డిమాండ్లు ఇవే :**

1. పీఎఫ్ఆర్డీఏ చట్టం తొలగింపు
2. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు
3. ఆదాయ పన్ను పరిధి పెంపు
4. ప్రైవేటైజేషన్ ఆలోచన విరమింపు
5. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్
6. ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలి
7. కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి.

హాజరైన గ్రేటర్ చీఫ్ కట్కూరి శ్రీకాంత్ హైదరాబాద్ బీమా భవన్ లో గ్రేటర్ హైదరాబాద్ టీఎన్జీవో అధ్యక్షుడు కట్కూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వివిధ శాఖల నుంచి తెలంగాణ ఎన్జీవోస్ పాల్గొని దిగ్విజయం చేశారు. కార్యక్రమంలో శ్రీ మారం జగదీష్ గారు, ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఎన్జీవోస్ కేంద్ర సంఘం హాజరైంది. ఉద్యోగులు తమ సమస్య సాధనలకై మరొకసారి ఉద్యమ బాట పట్టాలని పిలుపునిచ్చారు. కస్తూరి వెంకటేశ్వర్లు సహాధ్యక్షులు, కేంద్ర సంఘం, శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షుడు కేంద్ర సంఘం, శ్రీమతి శైలజ ప్రచార కార్యదర్శి కేంద్ర సంఘం, టీఎన్జీవోస్ నగర్ శాఖ నుండి కట్కూరి శ్రీకాంత్, అధ్యక్షులు, శ్రీ పంతులు హరికృష్ణ, కార్యదర్శి, మెట్టు నాగిరెడ్డి, సహాధ్యక్షులు, వరలక్ష్మి, ప్రశాంతి, అవినాష్, దాస్, రమేష్, బాలాజీ మరియు వివిధ శాఖల అధ్యక్ష కార్యదర్శులు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.




# ప్రజలు పోలిసు స్టేషన్‌కు సరదాగా రారు

## - పోలీసుల తీరుపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు- ఎఫ్ఐఆర్ నమోదు చేయించడం ప్రజలకు కష్టంగా మారింది



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రజల పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలీసుల తీరు మారాల్సిన అవసరం ఉందని పేర్కొంది. పోలీసులు ఉన్నది ప్రజల కోసం వారిని భయాందోళనలకు గురిచేయడానికి కాదని హైకోర్టు సీజే ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. పోలీసుల ప్రవర్తన మార్చుకునేలా, వారి విధులను గుర్తు చేసేలా అవగాహన తరగతులు నిర్వహించాలని డీజీపీకి చెప్పాలని అదనపు ఏజీకి హైకోర్టు సూచించింది. పోలీస్ స్టేషన్‌కు పౌరులు సరదాగా రారని న్యాయవాదులు, డాక్టర్లతో పాటు పోలీసుల వద్దకు ఎవరూ వెళ్లాలని కోరుకోరని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఎఫ్ఐఆర్ నమోదు చేయించడం ప్రజలకు కష్టంగా మారిందని, ఇకపై కేసు నమోదు చేయలేదంటూ ఎవరూ కోర్టుకు రాకుండా డీజీపీ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. తనపట్ల అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తిపై ఫిర్యాదు చేసినా కరీంనగర్ రెండో పట్టణ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని సవాలు చేస్తూ ఓ మహిళ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం విచారణ చేపట్టింది. కోర్టు ఆదేశాలతో ఎస్‌హెచ్‌వో ఓదెల వెంకటేశ్ వ్యక్తిగతంగా హాజరయ్యారు. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్ వాదనలు వినిపిస్తూ 14న ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదులో జాప్యాన్ని ప్రభుత్వ న్యాయవాది సమర్థించినందుకు వారి తరఫున ఏఏజీ క్షమాపణ కోరారు. దీంతో ఎస్‌హెచ్‌వోను వదిలిపెట్టలేమని ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంపై వివరణ ఇచ్చుకోవాల్సిందేనని హైకోర్టు తేల్చి చెప్పింది. ఉద్యోగం నుంచి తొలగించినందుకు మహిళ ఫిర్యాదు చేయడానికి వచ్చారని చెబుతున్నారు. ఒకవేళ అది తప్పుడు ఫిర్యాదు అయినా తీవ్రమైన ఆరోపణలున్నప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిందేనని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ తర్వాత దర్యాప్తులో అసలు విషయాలు తెలుస్తాయిని తెలిపింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసినందున పిటిషన్ పై అభ్యర్థనలను మూసి వేస్తున్నామని, ఎస్‌హెచ్‌ఓ వివరణ నిమిత్తం విచారణను మార్చి 4వ తేదీకి వాయిదా వేస్తున్నామని తెలిపింది. ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడానికి కారణాలేమిటో వివరణ ఇస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించింది.

# లోక్‌సభ ఎన్నికలపై టీ బీజేపీ దూకుడు

## – ఈ నెలలో రథయాత్రలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణ బీజేపీ సిద్ధమవుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో డీలాపడ్డ రాష్ట్ర బీజేపీ పార్లమెంట్ ఎన్నికల్లో పుంజుకోవాలని చూస్తోంది. అందుకే ఎన్నికలపై స్పీడ్ పెంచింది. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా యాత్రకు రెడీ అవుతోంది. ఈ నెల 20వ తేదీ నుంచి ఐదు క్లస్టర్లలో రథయాత్రలు చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. జాతీయ బీజేపీ నేతలు ఈ రథయాత్రలను ప్రారంభించనున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు రథయాత్రలను ప్రారంభించేలా తెలంగా బీజేపీ సన్నాహాలు చేస్తోంది. 20 నుంచి 29వ తేదీ వరకు 10 రోజుల పాటు యాత్రలు కొనసాగనున్నాయి. బీజేపీ అగ్రనేతలు కూడా ఈ యాత్రలలో పాల్గొని ఎన్నికల ప్రచారం చేయనున్నారు. గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 119 స్థానాలకు కేవలం 8 సీట్లను మాత్రమే బీజేపీ గెలుచుకుంది. దీంతో లోక్‌సభ ఎన్నికల్లో తిరిగి బలం పెంచుకోవాలని కాషాయ దళం చూస్తోంది. దీంతో పార్లమెంట్ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలకు తేడా ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ఏ పార్టీ వస్తే బాగుంటుందనేది పరిగణలోకి తీసుకుని ప్రజలు ఓట్లు వేస్తారు. కానీ పార్లమెంట్ ఎన్నికల్లో జాతీయ అంశాల ఆధారంగా ఓట్లు వేస్తారు. ప్రస్తుతం జాతీయ స్థాయిలో బీజేపీ బలంగా ఉంటుంది. ప్రధాని మోదీ క్రేజ్ ఇప్పటికీ తగ్గలేదు. అయోధ్యలో రామమందిరం నిర్మాణంతో బీజేపీ హవా దేశవ్యాప్తంగా మరింత పెరిగింది. తెలంగాణలో కూడా దీని ప్రభావం ఉండే అవకాశముంది. 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఒకే ఒక్క స్థానం మాత్రమే గెలుచుకుంది. గోషామహల్ నుంచి రాజాసింగ్ ఒక్కరే విజయం సాధించారు. కానీ ఆ తర్వాత జరిగిన 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఎవరూ ఊహించని విధంగా 4 స్థానాలు గెలుచుకుంది. సికింద్రాబాద్ నుంచి కిషన్ రెడ్డి, కరీంనగర్ నుంచి బండి సంజయ్, నిజామాబాద్ నుంచి ధర్మపురి అర్వింద్, ఆదిలాబాద్ నుంచి సోయం బాపూరావు విజయం సాధించారు. దీనిని బట్టి చూస్తే అసెంబ్లీ ఎన్నికలు, లోక్ సభ ఎన్నికలను ప్రజలు వేరుగా చూస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ సారి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలుచుకోగా13.9 శాతం ఓట్లను దక్కించుకుంది. దీంతో లోక్‌సభ ఎన్నికల్లో 10 స్థానాలను దక్కించుకోవాలనేది బీజేపీ టార్గెట్ పెట్టుకుంది. అందుకు తగ్గట్లు కార్యాచరణను రూపొందిస్తోంది. ఇప్పటికే అభ్యర్థుల ఎంపికను కూడా కాషాయ పార్టీ చేపట్టింది. అభ్యర్థులను దాదాపు ఖరారు చేయగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాతనే ప్రకటించే అవకాశముంది. బీజేపీ ఎప్పుడూ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాతనే అభ్యర్థుల ప్రకటన చేస్తూ ఉంటుంది. ఈ సారి ఎన్నికల్లో కూడా అదే ఫార్ములాను ఫాలో కానుంది. అటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా లోక్‌సభ ఎన్నికలపై కసరత్తు చేస్తోన్నాయి. బీఆర్ఎస్ ఇప్పటికే పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించింది. ఇక రేవంత్ రెడ్డి ఇటీవల పార్లమెంట్ ఎన్నికలకు శంఖారావం పూరించారు. ఇటీవల వచ్చిన వివిధ సర్వేలు కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ 12 పార్లమెంట్ సీట్లను గెలుచుకునే అవకాశముందని అంచనా వేశాయి. ఈ సర్వే ఫలితాలు హస్తం పార్టీలో జోష్ నింపుతున్నాయి.

# వైసీపీ ఏడో జాబితా విడుదల

## – ఎవరికి అవకాశం దక్కిందంటే?

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఇంఛార్జీల మార్పు ప్రక్రియ కొనసాగుతోంది. తాజాగా, శుక్రవారం రాత్రి ఏడో జాబితాను ఆ పార్టీ విడుదల చేసింది. పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గానికి ఎడం బాలాజీని, కందుకూరుకు కటారి అరవిందా యాదవ్‌ను పార్టీ సమన్వయ కర్తలుగా అధిష్టానం నియమించింది. ఇప్పటికే ఆరు జాబితాలు ప్రకటించగా తాజాగా, ఏడో జాబితాలో కేవలం ఇద్దరు పేర్లు మాత్రమే ప్రకటించింది. పర్చూరు ఇంఛార్జీగా ఉన్న ఆమంచి కృష్ణమోహన్‌ను పార్టీ తప్పించింది. అలాగే కందుకూరు ఇంఛార్జ్ మహీధరరెడ్డిని తప్పించింది. కాగా, ఇప్పటి వరకు ఆరు విడతల్లో 63 అసెంబ్లీ, 16 లోక్‌సభ సీట్లకు ఇంఛార్జులను నియమించిన విషయం తెలిసిందే. కాగా, ఇప్పటివరకు ఆరు జాబితాలు విడుదల చేసింది వైసీపీ అగ్రనాయకత్వం అనేక మార్పులు చేర్పులు చేసింది. పలువురు సిట్టింగ్‌లకు టికెట్ల నిరాకరించారు జగన్. కొందరు ఎమ్మెల్యేలను ఎంపీలుగా, కొందరు ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా బరిలోకి దింపుతున్నారు. కొన్ని చోట్ల కొత్త వారికి అవకాశం ఇచ్చారు. ప్రకాశం జిల్లా పర్చూరు నియోజకవర్గం ఇంఛార్జిగా ప్రస్తుతం ఆమంచి కృష్ణ మోహన్ ఉన్నారు. ఈ ఎన్నికల్లో తాను పర్చూరు నుంచి పోటీ చేయలేను అని వైసీపీ అధిష్టానంతో చెప్పారు కృష్ణమోహన్. చీరాల నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని ఆయన కోరుతున్నారు. ఈ నేపథ్యంలో పర్చూరు నియోజకవర్గానికి కొత్త ఇంచార్జ్ ని ప్రకటించింది వైసీపీ అధిష్టానం. ఎడం బాలాజీ గతంలోనూ పర్చూరు వైసీపీ ఇంఛార్జిగా పని చేశారు. 2019 ఎన్నికలకు ముందు ఆయన వైసీపీని వీడి టీడీపీలో చేరారు. తాజాగా శుక్రవారం మధ్యాహ్నం సీఎం జగన్ ను కలిసి పర్చూరు గురించి చర్చించారు. ఈ క్రమంలో ఆయనను పర్చూరు వైసీపీ ఇంచార్జిగా నియమించడం గమనార్హం.



## డిస్పాచ్ సెంటర్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ జి.సృజన



**కర్నూలు** రానున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్పాచ్ సెంటర్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ జి.సృజన పరిశీలించారు. శుక్రవారం స్థానిక సిల్వర్ జూబ్లీ కళాశాలలో ఏర్పాటు చేయనున్న కోడుమూరు, కర్నూలు ఔట్ డోర్ స్టేడియంలో ఏర్పాటు చేయనున్న కర్నూలు



నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి డిస్పాచ్ సెంటర్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ జి.సృజన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మొట్టమొదటిగా ఏ సెక్టార్ పోలింగ్ కేంద్రం దూరంగా ఉంటుందో అటువంటి కేంద్రాలకు ప్రాధాన్యత క్రమంలో పోలింగ్ సామాగ్రిని అందించి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని కర్నూల్, కోడుమూరు రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.. అదే విధంగా పోలింగ్ మెటీరియల్ స్ట్రాంగ్ రూమ్ నుండి తీసుకొని రావడానికి, పోలింగ్ సిబ్బందిని ఎన్నికల సామగ్రితో బస్సు ఎక్కించేందుకు గాను అవసరమైన సెక్యూరిటీ సిబ్బందిని జిల్లా ఎస్పీ గారితో మాట్లాడి ఏర్పాటు చేయించడం జరుగుతుందన్నారు.. ఎన్నికల సామాగ్రి స్ట్రాంగ్ రూమ్ లో పెట్టిన తర్వాత ఎవ్వరూ ప్రవేశించకుండా సీలింగ్ చేయాలన్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ చేసే సమయంలో ఇతరులు లోపలికి రాకుండా మెయిన్ ఎంట్రన్స్ గేట్ వద్ద బ్యారికేడ్లు ఏర్పాటు చేసి కేవలం పోలింగ్ సామగ్రితో సిబ్బంది వెళ్ళే బస్సులు మాత్రమే ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు సంబంధించిన పోలీసు బందోబస్తు కూడా ఉండే విధంగా ఏర్పాటు చేయిస్తామన్నారు. పోలింగ్ సామాగ్రిని త్వరితగతిన పంపిణీ చేసే దానికి ఎంత మంది మ్యాన్ పవర్ అవసరం ఉంటుందో చెక్ చేసుకోవాలని అదే విధంగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద టెంట్లు ఏర్పాటు చేయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ సూచించారు.. వివిధ పోలింగ్ కేంద్రాలు వివిధ రూట్ మ్యాప్ లలో ఉంటాయి కానుక, బస్సులకు రూట్ మ్యాప్ నెంబరింగ్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత రిటర్నింగ్ అధికారులకు తెలిపారు.. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకొని రావాలని కలెక్టర్ ఆర్ఓలకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, టిడ్కో ఎస్ఈ రాజశేఖర్, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు, డిఆర్ఓ మధుసూదనరావు, కర్నూలు ఆర్డీఓ శేషి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండించిన పంటలకు

# మద్దతు ధర చట్టం చేయాలి

- రైతుల బ్యాంకు రుణాలు రెండు లక్షలు మాఫీ చేయాలి
- ఇన్పుట్ సబ్సిడీ పంటల బీమా ఇవ్వాలి
- విద్యుత్తును ప్రైవేట్ పరం చేయకుండా, మోటార్లకు మీటర్లు బిగించరాదు
- ఢిల్లీలో రైతాంగ పోరాటంలో చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలి



**కౌతాళం** మోడీ కార్పొరేట్లకు రెడ్ కార్పొరేట్ల పరుస్తూ రైతాంగం పై ముళ్ల బుల్లెట్లు కురిపిస్తున్న వైఖరిని ఖండించాలని గ్రామీణ భారత్ బంద్ లో భాగంగా కౌతాళంలో ర్యాలీ, అంబేద్కర్ సర్కిల్లో రాస్తారోకో సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు జగదీష్ సంయుక్తంగామాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ ఉద్యమానికి తలవంచి వ్యవసాయం నల్ల చట్టాలను రద్దు చేస్తాను అని హామీ ఇచ్చి, వాటిని అమలుపరచడానికి ప్రయత్నం చేస్తున్నది .విద్యుత్ చట్ట సవరణ బిల్లు పార్లమెంటు ముందు పెట్టిది .కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇచ్చిన ప్రభుత్వం సామాన్య ప్రజల నిత్యావసర వస్తువుల్ల అన్నిటి పైన జిఎస్టి పేరుతో పన్నులు పెంచిందని అన్నారు

.గత 10 సంవత్సరంలో బిజెపి ప్రభుత్వం అనుసరించిన విధానాలు వల్ల అదా ని, అంబానీలు ప్రపంచ కుబేరుల జాబితాలో చేరగా ,పేద ప్రజలు, రైతులు ,కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు లక్ష యాభై వేల మంది బలస్మరణం పాలయ్యారని వారన్నారు. మండలంలో సంవత్సరం వర్షాలు లేక రైతులు వేసిన అన్ని రకాల పంటలు ఎండిపోయిన వి .పత్తి ,మిరప పెట్టిన పెట్టుబడులు కూడా రాక అప్పుల పాలై బతుకు తెరువు కోసం ఇతర ప్రాంతాలు వలసలు పోయినారు .పత్తికి ఎకరాకి 50, 60 వేలు రూపాయలు పెట్టుబడి పెట్టినారు. మిరప వేసిన రైతులు ఎకరానికి లక్ష రూపాయలు పైబడి పెట్టుబడి పెట్టినారు .ఎల్ ఎల్ సి నీళ్లు నవంబర్ నెలలో బందు కావడంతో మిరప వేసిన రైతులు దివాలా తీశారు. మండలాన్ని ప్రభుత్వము కరువు మండలంగా ప్రకటించిన ఒక రూపాయి కూడా ప్రభుత్వం సాయం చేయలేదు .అందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి ఇన్పుట్ సబ్సిడీ ,పంటల బీమా, బ్యాంకు రుణాలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఈరన్న అధ్యక్షతన జరిగినది నాయకులు వెంకటేష్, ఉలిగయ్యా, రామలింగ ,రామాంజనేయులు, హనుమంతు రైతు సంఘం నాయకులు నాగేంద్ర, రమేష్, ఉల్లిగయ్య ,చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# మూడో స్థానానికి భారత్ ఆర్థిక వ్యవస్థ

జపాన్‌ను వెనక్కి నెట్టిన జర్మనీ.. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. గత 14 ఏళ్లుగా మూడో స్థానంలో ఉన్న జపాన్..నాలుగో స్థానానికి పడిపోయింది. ఆర్థిక మాంద్యం ప్రభావానికి లోనవుతున్న జపాన్‌ను వెనక్కి నెట్టి జర్మనీ మూడో స్థానంలో నిలిచింది. తాజా గణాంకాల మేరకు గత సంవత్సరం జపాన్ ఆర్థిక వ్యవస్థ 1.9 శాతం జీడీపీ వృద్ధిని నమోదు చేసుకుంది. గత ఏడాది జపాన్ 4.2 ట్రిలియన్ డాలర్ల వాస్తవిక జీడీపీ నమోదు చేసుకోగా.. జర్మనీ 4.4 ట్రినియన్ డాలర్లు నమోదు చేసుకుంది. దేశంలో వృద్ధుల సంఖ్య పెరగడం, పిల్లల సంఖ్య తగ్గడం జపాన్ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. ఫలితంగా జపాన్ పోటీతత్వాన్ని, ఉత్పాదకతను కోల్పోతోందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. డాలర్‌తో పోలిస్తే యెన్ విలువ పతనం కావడంతో జపాన్ ఆర్థిక పరిస్థితి బలహీనపడింది. డాలర్‌తో పోలిస్తే జపాన్ కరెన్సీ 2022లో దాదాపు 20 శాతం క్షీణించగా, 2023లో ఏడు శాతం పడిపోయింది.ఒకప్పుడు అగ్ర రాజ్యం అమెరికా ఆర్థిక వ్యవస్థను ఛాలెంజ్ చేసిన జపాన్.. ఇప్పుడు క్రమంగా తన ప్రాభవాన్ని కోల్పోతోంది. 1990ల నుంచి జపాన్ ఆర్థిక వ్యవస్థ జోరు తగ్గింది. 2010 నాటి వరకు జపాన్ ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా చలామణి అయ్యేది. అయితే ఆ దేశాన్ని చైనా వెనక్కి నెట్టి.. రెండో స్థానాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడు చైనా ఆర్థిక వ్యవస్థ పరిణామం జపాన్ కంటే నాలుగు రెట్లు ఎక్కువగా ఉంది. ఇప్పుడు జపాన్ మరో స్థానాన్ని కోల్పోయి.. జర్మనీ కంటే దిగువున నాలుగో స్థానానికి పరిమితం అయ్యింది. యూరఫ్ దేశాల్లో జర్మనీ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తోంది. అయితే జర్మనీ ఆర్థిక పరిస్థితి కూడా ప్రస్తుతం కొన్ని ఆటుపోట్లను ఎదుర్కొంటోంది.జపాన్, జర్మనీ ఆర్థిక వ్యవస్థలు నేలచూపులు చూస్తుండగా.. భారత్ ఆర్థిక వ్యవస్థ పైపైకి దూసుకుపోతోంది. కొన్నేళ్లలో జర్మనీ, జపాన్‌లను భారత్ వెనక్కే నెట్టి.. మూడో స్థానానికి ఎగబాకే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం అమెరికా, చైనా, జర్మనీ, జపాన్‌ల తర్వాత ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉంది. జర్మనీలో ద్రవ్యోల్బణం గరిష్ట స్థాయికి చేరుకుంది. ఇంధన ధరలు ఆకాశాన్ని అంటుతుండటంతో ఆర్థిక వృద్ధి నిలిచిపోయింది. జపాన్, జర్మనీ జనాభాలో వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా.. సహజ వనరులు తగ్గుతున్నాయి. ఆ రెండు దేశాలు కార్ల ఎగుమతిలో కఠినమైన పోటీని ఎదుర్కొంటున్నారు. ఎఓఈ డేటా ప్రకారం, భారతదేశం 2026లో జపాన్‌ను, 2027లో జర్మనీని అధిగమించగలదని అంచనా. కానీ జపాన్ , జర్మనీల్లో నెలకొన్న ప్రతికూల ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా భారత్ త్వరలోనే ఈ దేశాలను అధిగమించే అవకాశం ఉందని భావిస్తున్నారు.ఫోర్బ్స్ ప్రకారం, అమెరికా ప్రస్తుతం 27.974 ట్రిలియన్ల డాలర్లతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. 18.566 ట్రిల్లియన్ డాలర్లతో చైనా రెండో స్థానంలో నిలుస్తోంది. 4.730 ట్రిల్లియన్ డాలర్లతో జర్మనీ మూడో స్థానంలో, 4.291 ట్రిల్లియన్ డాలర్లతో జపాన్ నాలుగో స్థానంలో ఉన్నాయి. భారతదేశం 4.112 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తోంది.బ్రిటన్ జనాభా దాదాపు 7 కోట్లు కాగా, అంచనాల ప్రకారం ప్రస్తుతం భారతదేశ జనాభా దాదాపు 140 కోట్లు. బ్రిటన్ కంటే భారతదేశం పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడం పెద్ద విషయం కాదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకంటే సంపద పరంగా భారతదేశం బ్రిటన్ కంటే ఇరవై రెట్లు వెనుకబడి ఉంది."ఆర్థిక వ్యవస్థ మొత్తం పరిమాణంలో భారతదేశం బ్రిటన్‌ను అధిగమిస్తుంది. కానీ, ముఖ్యమైన విషయం ప్రజల ఆర్థిక పరిస్థితి. బ్రిటన్ తలసరి ఆదాయం ఇప్పటికీ 45,000 డాలర్లకు పైగానే ఉంది. అదే ఇండియాలో తలసరి ఆదాయం ఏడాదికి కేవలం 2,000 డాలర్లు మాత్రమే" అని సీనియర్ జర్నలిస్ట్, ఆర్థిక విశ్లేషకుడు ఎం.కె. వేణు అన్నారు.రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలను పోల్చాలంటే తలసరి ఆదాయాలను పోల్చి చూడటం సరైన విధానమని వేణు అన్నారు."ఈ విషయంలో భారతదేశం ఇప్పటికీ యూకే కన్నా చాలా వెనుకబడి ఉంది. తలసరి ఆదాయంలో భారతదేశం చాలా వెనుకబడిన దేశాల జాబితాలో ఉంది. ఈ పరిస్థితుల్లో ఆర్థిక పరంగా భారత్ బ్రిటన్‌ను అధిగమించిందని చెప్పడం సరికాదు" అన్నారు వేణు.ఇదే విషయాన్ని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ ప్రొఫెసర్, ఆర్థిక వ్యవహారాల నిపుణుడు అరుణ్ కుమార్ కూడా చెప్పారు."భారత జనాభా బ్రిటన్ జనాభా కంటే ఇరవై రెట్లు ఎక్కువ. మన జీడీపీ వారి జీడీపీతో సమానంగా ఉన్నామంటే, తలసరి ఆదాయంలో మనం 20 రెట్లు వెనకబడి ఉన్నామని అర్థం. యూకే ఆర్థిక వ్యవస్థను, భారత ఆర్థిక వ్యవస్థను పోల్చడం సరికాదు. తలసరి ఆదాయంలో మనం యూకే కన్నా చాలా వెనకబడి ఉన్నాం" అన్నారు ప్రొఫెసర్ అరుణ్ కుమార్.ఇంతకు ముందు మనకు అభివృద్ధి చెందుతున్న లేదా వెనుకబడిన దేశంగానే పేరుంది. కానీ, ఇప్పుడు భారతదేశం ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారింది. గత పదేళ్లలో లేదా 1990లలో భారతదేశం తీసుకున్న చర్యలు వాటి ప్రభావాన్ని చూపించాయి.

భారతదేశ విదేశీ మారకద్రవ్య నిల్వలు పెరిగాయి. 9వ దశకంలో భారతదేశం దగ్గర పరిమిత నిల్వలు మాత్రమే ఉన్నాయి. కానీ, నేడు భారతదేశం అతిపెద్ద విదేశీ మారక నిల్వలున్న నాలుగు దేశాలలో ఒకటి" అని కేడియా అన్నారు."బ్రిటన్, పశ్చిమ ఐరోపా దేశాల ఆర్థిక వ్యవస్థలు కుంచించుకుపోతున్నప్పటికీ, భారతదేశ ఆర్థిక వ్యవస్థ క్రమంగా పురోగమిస్తోంది. ఎన్ని సవాళ్లు ఎదురైనా, భారతదేశం తన వృద్ధి రేటును కొనసాగించింది" అని కేడియా అన్నారు."ప్రస్తుతం పాశ్చాత్య దేశాల ఆర్థిక వ్యవస్థలలో క్షీణత ఉంది. దాని నుండి భారతదేశం కూడా లాభపడింది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఇంకా పురోగమిస్తోంది. అయితే భారతదేశ ఆర్థిక వ్యవస్థ రాబోయే నాలుగు-ఐదేళ్ల పాటు వృద్ధి చెందుతూనే ఉన్నప్పటికీ, ప్రజల వ్యక్తిగత ఆదాయం పాశ్చాత్య దేశాల స్థాయికి చేరుకోవడానికి చాలా సమయం పడుతుంది" అని వేణు అభిప్రాయపడ్డారు.

# డెంగ్యూ నుంచి త్వరగా బయటపడేసే ఈ ఫుడ్ ఐటమ్స్ మీకు తెలుసా..?









ప్రతి ఏడాది భారీ సంఖ్యలో జనం డెంగ్యూ బారిన పడుతున్నారు. డెంగ్యూ దోమల సంతతి పెరగడానికి నిలువ నీరు కారణమవుతున్నది. ఒకవేళ మీరు డెంగ్యూ బారినపడితే తిరిగి కోలుకునే వరకు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే ప్రాణాలకే ప్రమాదం. మీరు ఎంత త్వరగా డెంగ్యూ నుంచి కోలుకుంటారనేది మీరు తీసుకునే ఆహారంపై కూడా ఆధారపడి ఉంటుంది. కాబట్టి డెంగ్యూ భారీ నుంచి సత్వరమే బయటపడేసే కొన్ని ఆహార పదార్థాల గురించి ఇక్కడ తెలుసుకుందాం..

**1. కొబ్బరి నీళ్లు :** డెంగ్యూ బారిన పడితే శరీరం బాగా డీ హైడ్రేషన్‌కు గురవుతుంది. ఈ సమస్య నుంచి గట్టెక్కడానికి కొబ్బరి నీళ్లు బాగా తోడ్పడుతాయి. కాబట్టి డెంగ్యూ రోగులకు వైద్యులు కొబ్బరి నీళ్లు తాగాలని సూచిస్తుంటారు.

**2. పొప్పడి ఆకుల రసం** పొప్పడి ఆకుల రసం కూడా డెంగ్యూ చికిత్సలో బాగా పనిచేస్తుంది. డెంగ్యూ రోగి పొప్పడి ఆకుల రసం తీసుకోవడం వల్ల ప్లేట్‌లెట్ కౌంట్ మెరుగుపడుతుంది. అదేవిధంగా రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. మంచి ఫలితం రావాలంటే డెంగ్యూ పేషెంట్ పొప్పడి ఆకుల రసాన్ని నీటితో కలిపి రోజుకు రెండుమూడు సార్లు తీసుకోవాలి.

**3. మేక పాలు** మేక పాలలో సెలెనియం పుష్కలంగా ఉంటుంది. రోగనిరోధక వ్యవస్థ సక్రమంగా పనిచేయడంలో సెలెనియం కీలకపాత్ర పోషిస్తుంది. శరీరంలో వైరస్‌లు వృద్ధి చెందకుండా కూడా సెలెనియం తోడ్పడుతుంది. కాబట్టి డెంగ్యూ పేషెంట్‌లు త్వరగా కోలుకోవడానికి మేక పాలు తీసుకోవడం చాలా ముఖ్యం.

**4. కివీ ఫ్రూట్** డెంగ్యూ పేషెంట్ కివీ పండును ఆహారంలో తీసుకోవడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది శరీరంలో రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. అంతేగాక ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది.

**5. వేప ఆకులు :** వేప ఆకులలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. ఇవి వైరస్‌ల వృద్ధిని, వ్యాప్తిని అరికట్టడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. డెంగ్యూ చికిత్సలో ప్రకృతి సిద్ధమైన ఔషధంగా వేప ఆకులు పనిచేస్తాయి.

## యూరినరీ ట్రాక్ట్ ఇన్‌ఫెక్షనా..?


### జీవనశైలి మార్పులతో నిరోధించుకో..!



మూత్రనాళంలోని ఏదైనా ప్రాంతంలోకి హానికరమైన బ్యాక్టీరియా ప్రవేశించినప్పుడు యూరినరీ ఇన్ఫెక్షన్ గురవుతుంటారు. మహిళల్లో ఈ సమస్య సర్వసాధారణంగా కనిపిస్తుంటుంది. ఈ సమస్యను ఎదుర్కొంటున్న వారిలో పొత్తి కడుపులో మంట, మూత్రం రంగు మారటం, వెంటవెంటనే మూత్రానికి వెళ్ళటం వంటి లక్షణాలు కనపడతాయి. వెన్నెముక, పొత్తికడుపు కింది భాగంలో నొప్పి కనిపిస్తుంది. పరిశుభ్రత లోపించడం అనేది ప్రధాన కారణమైనప్పటికీ యాంటీ బయోటిక్స్ అధికంగా వాడటం, మూత్రపిండంలో రాళ్లు వంటి వాటితో కూడా యూటీఐ వచ్చే అవకాశాలు ఉన్నాయి. కొన్ని రకాల జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా యూటీఐ సమస్యను నిరోధించవచ్చునని సెలవిస్తున్నారు వైద్య నిపుణులు. ఈ సమస్యను ఎదుర్కొంటున్నవారి శరీరం డీహైడ్రేట్ అవుతుంది. ఎక్కువ మొత్తంలో నీరు తాగడం ద్వారా శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచి బ్యాక్టీరియాకు తక్కువ అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. అలాగే ట్రాక్ట్‌లో బ్యాక్టీరియా ఉండకుండా ఎప్పటికప్పుడు మూత్రం ద్వారా బయటకు పంపుతుంది. అందుకని రోజులో కనీసం మూడు లీటర్లకు తక్కువ కాకుండా ద్రవాలు తీసుకోవాలి. కొబ్బరి నీరు మరీ మంచిది. బియ్యం నీరు ఇన్‌ఫెక్షన్‌ను తగ్గించేందుకు సాయపడుతుంది. యూటీఐ సమస్యతో బాధపడుతున్న వారు హై ఫైబర్ ఉన్న ఆహారాలను తీసుకోవడంపై దృష్టిసారించాలి. అధిక ఫైబర్ ఫుడ్స్ సహజంగా మూత్రాశయం, మూత్రనాళాలను శుభ్రపరుస్తుంది. తద్వారా యూటీఐ సమస్యను నిరోధించుకోవచ్చు. అలాగే మలబద్దకం సమస్యను కూడా నివారించుకోవడంలో సాయపడతాయి. నిత్యం దాదాపు 25 గ్రాముల ఫైబర్ కలిగిన పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, గింజలు, చిక్కుళ్లు తినడం అలవాటు చేసుకోవాలి. రెగ్యులర్‌గా వ్యాయామం చేయడం ద్వారా యూటీఐ సహా అనేక రకాల ఆరోగ్య పరిస్థితులను నివారించుకోవచ్చు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడం ద్వారా యూటీఐ ప్రమాదాన్ని తగ్గించేందుకు సాధారణ వ్యాయామాల్ని ఎంచుకోవాలి. శరీర ఉష్ణోగ్రత పెరిగిన సందర్భాల్లో ఈ సమస్య కూడా పెరుగుతుంది. క్రమం తప్పకుండా చేసే వ్యాయామాలతో మూత్రాశయం బలపడి మూత్ర విసర్జన చేసే సమయాన్ని తగ్గిస్తుంది. కొన్ని రకాల ఆహారాలు, పానీయాలు మూత్రనాళానికి చికాకు కలిగిస్తుంటాయి. ఇవి కూడా యూటీఐకి కారణమవుతుంటాయి.

యూటీఐని ప్రేరేపించే ఆహారాలు, పానీయాలను దూరం పెట్టడం చాలా మంచిది. ముఖ్యంగా మసాలా ఆహారాలు, సిట్రస్ పండ్లు, కెఫిన్, బీర్, రెడ్ వైన్, ఇతర ఆల్కహాల్ పానీయాలను దూరం పెట్టాలి.

## వయసు పెరుగుతున్న కొద్దీ పీరియడ్స్‌లో మార్పులు.. ఇలా కనిపెట్టండి




మహిళల్లో పీరియడ్స్ రావడం సహజం. ఈ పీరియడ్స్ క్రమం తప్పకుండా వస్తే అది వారి ఆరోగ్యాన్ని సూచిస్తుందని చెప్పాలి. అయితే, పీరియడ్స్ సక్రమంగా రాకపోవడం, ఆలస్యం అవడానికి చాలా కారణాలుంటాయి. మహిళల వయసు పెరుగుతున్న కొద్దీ రుతుస్రావ చక్రంలో మార్పులు కనిపిస్తుంటాయి. వయసు పెరిగాక పీరియడ్స్ క్రమబద్ధతలో మార్పు కనిపిస్తూ ఉంటుంది. రక్తస్రావం క్రమరహితంగా కావడం, ఎక్కువ రోజుల పాటు రక్తస్రావం జరుగడం వంటి వాటిని గుర్తించి అర్థం చేసుకునేందుకు పీరియడ్స్‌ను ట్రాక్ చేస్తుండాలి. చాలా మంది మహిళలు పెండ్లి తర్వాత ఎంతో కొంత లావెక్కుతుంటారు. ఇది వారి రుతుక్రమాన్ని ప్రభావితం చేస్తుంది. బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) ఎక్కువగా ఉన్నవారిలో ఎండోమెట్రియల్ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. అయినప్పటికీ, అధిక బీఎంఐ హైపోథాలమస్-పిట్యూటరీ-ఒవారియన్ (హెచ్‌పీఓ) ఆక్సిస్ కార్యాచరణను ప్రభావితం చేస్తుందని సూచించడానికి ఆధారాలు కూడా ఉన్నాయి. అండాల విడుదలకు సహకరించే ఫోలికల్-స్టిమ్యులేటింగ్ హార్మోన్ల స్రావం కోసం ఈ ఆక్సిస్ బాధ్యత వహిస్తుంది.స్ట్రెస్ హార్మోన్స్ పెద్ద వారిలో స్ట్రెస్ హార్మోన్ కార్టిసాల్‌ను శరీరం అధిక స్థాయిలో ఉత్పత్తి చేయడం ప్రారంభిస్తుంది. ఇది పీరియడ్స్ నడిచే విధానాన్ని శాశ్వతంగా మార్చవచ్చు. కొన్నిసార్లు తేలికపాటి నుంచి తీవ్రమైన తిమ్మిర్లు, భారీ రక్తస్రావం లేదా రెండింటికి కూడా కారణంగా నిలుస్తుంది. ఒత్తిడి హార్మోన్లు నిలిచిపోగానే ఈ సమస్యలు కూడా తగ్గిపోతుంటాయి. అయితే ఈ లక్షణాలను స్థిరంగా, ఎక్కువ కాలం పాటు అనుభవిస్తున్నట్లయితే వెంటనే వైద్యుడ్ని సంప్రదించాలి. స్ట్రెస్ హార్మోన్స్ పీరియడ్ బ్లడ్ నాణ్యతను కూడా ప్రభావితం చేస్తాయి. అధిక కార్టిసాల్ స్థాయిలు రక్తం మరింత జిగటగా మారేందుకు సహకరించవచ్చు. ఫలితంగా రక్తం సిరల్లో సులభంగా ప్రవహించదు. ప్రతి నెల క్రమం తప్పకుండా అండం ఉత్పత్తి జరుగనిపక్షంలో గర్భం పొందలేరు. అదే వయసు మహిళల్లో అండాశయాలు అండాల ఉత్పత్తికి సిద్ధమయ్యేందుకు తీసుకునే సమయం తగ్గిపోతుంది. అండాల ఉత్పత్తి క్రమం తప్పకుండా మిస్ అయితే పీరియడ్స్‌పై కూడా ప్రభావం చూపుతాయి. ఓవేరియన్ రిజర్వ్ అనేది స్త్రీ తన అండాశయంలో నిల్వ చేసిన గుడ్ల సంఖ్యను సూచిస్తుంది. అండాశయ నిల్వలు ఎక్కువగా ఉన్న స్త్రీలలో పీరియడ్స్ ఆలస్యమయ్యే అవకాశం ఉంటుంది. గర్భాశయ ద్రవం ద్వారా ఈత కొట్టే స్పెర్మ్ ఫలదీకరణ బిందువుల కోసం వెతుకుతాయి. గర్భాశయంలో స్పెర్మ్, గుడ్డు కలిసి ఫలదీకరణం చెందడం ద్వారా పిండం తయారవుతుంది. అయితే మహిళ వయసు పెరిగాక ఇలా జరిగే అవకాశం తక్కువగా ఉంటుంది. అంటే.. అండాశయాలు గుడ్లను ఉత్పత్తి చేస్తూనే ఉంటాయి, కానీ అవి ఫలదీకరణం చేయడానికి సరిపోయే అవకాశం తక్కువగా ఉంటుందన్నమాట. అండాల ఉత్పత్తి తదుపరి కాలానికి మధ్య ఉండే సమయమే లూటియల్ దశ. ఈ దశ చివరిలో అండాశయం ప్రొజెస్టెరాన్‌ను విడుదల చేస్తుంది.

ఇది గర్భాశయ గోడను చిక్కగా చేయడమే కాకుండా గర్భాశయాన్ని గర్భధారణ కోసం సిద్ధం చేస్తుంది. షార్ట్ లూటియల్ ఫేజ్ అంటే పీరియడ్స్ సైకిల్ చివరలో గర్భాశయ గోడలో ఎక్కువ రక్తం ఉందని అర్థం. ఇది అసాధారణమైన తిమ్మిర్లను కలిగిస్తుంది. పెద్ద వయసు వారిలో షార్ట్ లూటియల్ దశ వంటి మార్పులను గుర్తించవచ్చు. ఈ మార్పుల గురించి తెలుసుకోవడం ద్వారా ఎక్కువ నొప్పి లేదా క్రమరహిత రక్తస్రావం కలిగిన సందర్భాల్లో వైద్యనిపుణులను సంప్రదించేందుకు వీలు చిక్కుతుంది.

విశ్లేషణలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే వాటితో పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు: ఎడిటర్

# రామగిరి సేవ సమితి అధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



మంథని (ప్రశ్న న్యూస్) కల్వచర్ల గ్రామంలోని గోకుల్ నగర్ కు చెందిన గంగినేని రాజక్క గత కొద్ది కాలంగా ఆనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని రామగిరి సేవ సమితి ముఖ్యులు, మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి దృష్టికి తీసుకురాగా రామగిరి సేవ సమితి సభ్యుల సహకారంతో వారికి 5000 రూపాయలు. 25కేజీ ల బియ్యం అందజేయడం జరిగింది. రామగిరి సేవ సమితి పేదలకు, అనారోగ్యంతో బాధపడే వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, విషయం తెలిపిన వెంటనే స్పందించిన దాతలకు ధన్యవాదాలు తెలుపుతూ ఇంకా ఎవరైనా సహాయం చేయాలనుకొనే వారు మమ్ములను సంప్రదించాలని మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రామగిరి సేవ సమితి సభ్యులు ఒరే సదయ్య,కొయ్యడ పరశు రామ్,మేకల మారుతి, కొప్పుల సునీల్,శీలం రాజు కుమార్,కొయ్యడ కిరణ్, గోనె రాము,కొట్టే స్వామి,ఉప్పరి అనిల్ పాల్గొన్నారు

# మంథని మున్సిపల్ చైర్ పర్సన్

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట శైలజ పై నెగ్గినా అవిశ్వాసం.





మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని మున్సిపల్ లోని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ పైన 9మంది కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. బీఆర్ఎస్ కు చెందిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పై ఈనెల 1వ తేదీన పెద్దపల్లి కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా, కలెక్టర్ ఆదేశాల మేరకు మంథని ఆర్డీవో, ప్రెసిడెంగు అధికారి హనుమానాయక్ అధ్యక్షతన అవిశ్వాసంపై శుక్రవారంప్రత్యేకసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 9 మందికౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా చేతులుఎత్తడంతో చైర్మన్ పుట్ట శైలజ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ పై అవిశ్వాసం నెగ్గినట్లు ఆర్డీవో ప్రకటించారు. అనంతరం మంథని పట్టణంలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి,స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావుకు పూలమాల వేసి నివాళి అర్పించిన కౌన్సిలర్లు మండల ,పట్టణ కాంగ్రెస్ నాయకులు మంథని ఎంపీపీ కొండ శంకర్ మంథని కాంగ్రెస్. అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఇనుముల సతీష్ మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్ పోలు శివ కుడుదుల వెంకన్న బండారి ప్రసాద్ పెండ్లి సురేష్ రెడ్డి అజీమ్ ఖాన్ కొత్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

## బూడిద గణేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి




మంథని( ప్రశ్న న్యూస్) కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మంథనిలో సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తాసిల్దార్ గిరికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో ఈ దేశాన్ని అప్రజాస్వామికంగా పరిపాలన కొనసాగించారని అన్నారు కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేయాలని సమగ్ర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి వనజారాణి సుగుణ వడ్లకొండ రాజయ్య చిప్పకుర్తి చందు సింగారం గట్టయ్య తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# ఎస్టి జావిర్ స్కూల్ లో సైన్స్ ఫెయిర్

## -ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపునగర్ కాలనీలోనీ ఎస్టి జావిర్ స్కూల్ నిర్వాహకులు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ,విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో కనబరచిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయని, టెక్నికల్ గా అభివృద్ధి చెందుతున్న దశలో ఉన్న ఈ తరానికి విద్యతోపాటు ఎన్నో రకాలైన ఆసక్తికర నైపుణ్యతలను తెలియపరచడానికి ఇలాంటి సైన్స్ ఫెయిర్ లాంటి కార్యక్రమాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయని, విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు, పాటలు, వివిధ రకాలైన వాటిని తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు విద్యార్థులపై దృష్టి సారించి సహకరిస్తూ భవిష్యత్ తరాలకు సహాయ సహకారాలను అందించే విధంగా తయారు చేయవలసిందిగా ఆకాంక్షించారు.ప్రత్యేక విద్యార్థి ఉన్నతమైన చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఎస్. రాజలక్ష్మి, చైర్ పర్సన్ రాజు, బాపునగర్ కాలనీ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, ప్రశాంతి నగర్ కాలనీ ప్రెసిడెంట్ యాదయ్య, గోపాల్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, అశోక్, ప్రభాకర్ రెడ్డి, నర్సింహా, మహేష్ చారీ, నయీమ్, యూసుఫ్,ముంతాజ్ బేగం, స్కూల్ స్టాఫ్, విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# యూజీడీ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) 124 డివిజన్ ఆల్విన్ కాలనీ పరిధిలోని వెంకటపాపయ్య నగర్ కాలనీ రోడ్డు నెంబర్ 1లో గతంలో మంజూరై పెండింగ్ వర్క్ భూగర్భ డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్య తలెత్తకుండా డ్రైనేజీ నిర్మాణ పనులను దగ్గరుండి పర్యవేక్షించాలని కాలనీ అసోసియేషన్ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, కాలనీ అధ్యక్షులు రాందాస్ గౌడ్, జూపల్లి జనార్ధన్ రావు,జీవన్ రెడ్డి, ఇశ్రాయిల్ పాస్టర్, నరసింహులు, జంగా రెడ్డి,రాము రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర లో మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



మేడారం(ప్రశ్న న్యూస్)శనివారం మేడారం లో రెవెన్యూ. సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. దేవాదాయ ధర్మాదాయ. అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క. పర్యటించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అమ్మవార్ల గద్దేల ప్రాంగణం. మీడి యా పాయింట్ .హరిత హోటల్ ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్నా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేణు గోపాల్ ఆర్డీఓ సత్యపాల్ రెడ్డీ డి పి ఓ వెంకయ్య ఎమ్మార్వో రవీందర్ పాల్గొన్నారు.

# హెచ్చరిక బోర్డులను అందచేసిన ప్రముఖ స్టీల్ కంపెనీ : ఎంపిఎల్ కంపెనీ



ములుగు(ప్రశ్న న్యూస్) మేడారం జాతర సందర్భంగా ప్రజల భద్రత దృష్ట్యా మరియు ట్రాఫిక్ నియంత్రణ కొరకు హైదరాబాద్ కి చెందిన ప్రముఖ స్టీల్ పైప్స్ కంపెనీ మహాలక్ష్మి ప్రొఫైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ. ఆరు లక్షల రూపాయలు విలువ చేసే యాబై బారికేడ్స్, రెండు లక్షల రూపాయలు విలువ చేసే మూడు వేల హేచ్చరిక బోర్డ్స్ ను ములుగు డిస్ట్రిక్ట్ పోలీస్ వారికి కంపెనీ ప్రతినిధి పి. కార్తిక్ గౌడ్ బ్రాండింగ్ మేనేజర్ మేడారం కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ వద్ద అందజేశారు. కంపెనీ సేవలకు ములుగు ఎస్ పి. ఎంపిఎల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి ఏటూరునాగారం సిరిశెట్టి సంకీర్త్ .ములుగు డిఎస్పి రవీందర్ .సిఐ పస్రా శంకర్. ఆర్ఐ సంతోష్. ఎంపిఎల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలను పట్టించుకోని ప్రత్యేక అధికారులు




ఏటూరునాగారం( ప్రశ్న న్యూస్) మండలంలో ఫిబ్రవరి 2వ తేదీ నుండి సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారులను నియ మించినప్పటికీ ఉమ్మడి ఏటూరు నాగారం మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉండగా 18 మంది అధికారులను ప్రత్యేక అధికారులను నియమించారు. కానీ ఇప్పటివరకు సంతకాలకే పరిమితమైనరు గాని గ్రామ పంచాయతీలలో గ్రామపంచాయతీకి సంబంధించిఏమేమి ఆస్తులు ఉన్నాయో మాజీ సర్పంచులు ఏమి అప్పగించారో తెలియని పరిస్థితిలో కొంత మంది ప్రత్యేక అధికారులు ఉన్నారు. కొద్ది రోజులలో వేసవి కాలం ప్రారంభం అవుతున్నప్పటికీ గ్రామాల లో మంచినీటి వసతికి ఎన్ని భావి బోర్లు ఉన్నాయి వాటికి సంబంధించిన కరెంటు మోటార్లు ఎన్ని ఉన్నాయో తెలియని పరిస్థితి. గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్లు అనుకోని కారణాలవల్ల బంద్ అయితే ప్రజల అవసరాలు తీర్చడానికి ఎలాంటి సౌకర్యాలు కల్పించాలో తెలియని వైనం. సంతకాలకే పరిమితమైన అధికారులు. జి పి లను సందర్శించిన వారు కొందరు మాత్రమే. ఇంకా మాజీ సర్పంచుల ఆధీనంలోనే కార్యదర్శులు సిబ్బంది. ఆస్తులు ఏన్నీ ఉన్నాయో తెలుసుకోవాల్సిన బాధ్యతలు ఉన్నప్పటికీ ప్రత్యేక అధికారులు వారు వారి పనుల్లో బిజీగా ఉండి గ్రామాలను సందర్శించే పరిస్థితి లేదని వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితులలో మాజీ కొంతమంది సర్పంచులు ఇంకా సర్పంచులుగా కొనసాగుతూ గ్రామపంచాయతీ లలో ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నప్పటికీ నియంత్రించవలసిన కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు చూస్తూ ఉండడంతో గ్రామాల్లోని ప్రజలు ఆశ్చర్య పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ప్రత్యేక అధికారులు గ్రామాలను సందర్శించి పారిశుద్ధ్య పనులు నీటి సరఫరా పర్యవేక్షిస్తూ గ్రామపంచాయతీ. ఆస్తులను కాపాడవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

# మేడారం జాతర కంట్రోల్ రూమ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## టోల్ ఫ్రీ 1800-425-0620



మేడారం(ప్రశ్న న్యూస్) ఐటీడీఏ క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మేడారం జాతర కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ తో కలిసి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ మేడారం జాతరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాం అని భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ (1800-425-0620)ను సంప్రదించవచ్చు. టోల్ ఫ్రీ నంబర్ 19 వ తేదీ నుంచి భక్తులకు అందుబాటులో ఉంటుందని అన్నారు. జాతర లో మొత్తం 382 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నాం అని మూడు ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్ అందుబాటులో ఉంటాయని జాతర లో ఎనిమిది జోన్లుగా 42 సెక్టార్స్ గా విభజించి ప్రతి జోన్ లో నోడల్ అధికారి జోనల్ అధికారి సెక్టోరల్ అధికారి విధులలో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ, అదనపు కలెక్టర్ ( రెవెన్యూ ) వేణు గోపాల్ , జిల్లా ఈ-డిస్ట్రిక్ మేనేజర్ దేవేందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు

# ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

## - కోల రవిందర్ ముదిరాజ్



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా ఆటో డ్రైవర్లు గత రెండు నెలలుగా సరైన ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆటో డ్రైవర్లను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సామాజిక కార్యకర్త, బివిపి సభ్యులు కోల రవిందర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం సూరారం చౌరస్తాలో ఆటో డ్రైవర్ల జె.ఎ.సి ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక వినతిపత్రం రూపొందించారు. అందులో ఉచిత బస్సు సౌకర్యంలో కొన్ని సవరణాలు చేయాలని, అర్హులైన వారికి, గ్రామీణ మహిళ రైతులకు, విద్యార్థులకు మాత్రమే ఉచిత ప్రయాణం కల్పిస్తే టీఎస్ఆర్టీసీలో కొంత వరకు నష్టాలను పూడ్చువచ్చని, దీంతో ఆటో డ్రైవర్లకు జీవనోపాధి లభిస్తుందని ఆ లేఖలో పేర్కొన్నారు. రవిందర్ ముదిరాజ్ ఆటో డ్రైవర్లకు మద్దతుగా నిలిచి అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం వలన లక్షలాధి మంది మా ఆటో సోదరులు ఉపాది కోల్పోతున్నారని, ఇప్పటి వరకు 16 మంది ఆటో డ్రైవర్లు ఫైనాన్స్ లు కట్టలేక, జీవనం గడవక ఆత్మహత్యలు చేసుకోవడం చాలా దురదృష్టకరమన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాలను ఔటర్ రింగ్ రోడ్ లోపల తెలంగాణ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రద్దు చేయాలని, అదేవిధంగా ఈ ఉచిత ప్రయాణం చేసే వారిలో లక్షలు సంపాదించేవారు, ఆదాయపు పన్ను చెల్లించేంవవారు, నెల నెల లక్షల కిరాయిలు తీసుకునే వారు కూడా ఉన్నారని, కావున ప్రభుత్వం ఈ సూచనలను పరిగణలోకి తీసుకొని సవరిస్తారని ఆశిస్తున్నట్లు రవిందర్ తెలిపారు. కావున మరోసారి మా ఆటో యూనియన్ అఖిల పక్షం తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.

## అక్రమ గ్యాస్ సిలిండర్ల పంపిణీతో అధిక దోపిడి



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ఉన్న రత్న గ్యాస్ సప్లైస్ వారు ప్రతి వినియోగదారుడికి రసీదు ఇచ్చి రసీదులో ఉన్నంత తీసుకోవాల్సి ఉండగా అందులో ఉన్నదానికి 50 నుంచి 100 రూపాయలు ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇది ఎందుకు అని వినియోగదారులు ప్రశ్నించగా మీ ఇంటి వరకు తేవడానికి ఆటో చార్జీలు తీసుకుంటున్నామన్నారు అయితే అసలు విషయానికి వస్తే రసీదులో ఉన్న అమౌంట్ కి గ్యాస్ ఏజెన్సీ వారు వినియోగదారుల ఇంటిలోకి తీసుకువెళ్లి కనెక్షన్ సరిగా ఉందా లేదా అని చెక్ చేసే బాధ్యత ఉంది . ఇలా ఇష్టం వచ్చిన రీతిలో వారి సప్లై ఉంది మైలారంలో కనెక్షన్ సరిగా ఫిట్ చేయకనే ఆక్సిడెంట్ అయింద నీ ఒకతనీ ప్రాణాలు కోల్పోయారు ఇది ప్రభుత్వం వారేమో గ్యాస్ ఇన్సూరెన్స్ ఉంటుంది అన్నారు ఒక ప్రాణం బలిగోన్నారు అది మరిచిన ఏజెన్సీ వారు ఇష్టం వచ్చిన రీతిలో ఆటో చార్జీల పేరుతో వంద రూపాయలు ఎక్స్ట్రా తీసుకోవడం రోడ్డుపైనే ఇంటి ముందర వదిలేసి పోవడం అది చేస్తున్నారు ఎందుకని ప్రశ్నించగా మా పని ఇంతే మేము ప్రైవేటు వ్యక్తులను మేము చేయము మీరు ఏదైనా ఉంటే ఆ కంపెనీ వారితోనే మాట్లాడుకోండి అని నిర్లక్ష్య సమాధానం ఇస్తున్నారు. ఇక గ్యాస్ వినియోగదారులకు వ్యాపారాల కొరకు కమర్షియల్ వాడాల్సి ఉంది కానీ కారు ,వ్యాన్ లాంటి వాహనాలకు నార్మల్ సిలిండర్లూ చాయ్ హోటల్ల, కొరకు వాడుతున్నారు కావున అధికారులు ఇకనైనా కళ్ళు తెరచి ధర్పల్లి వైపు చూడగలరు అని ప్రజలు అంటున్నారు.

## మార్చి 3 నుంచి రాజీవ్ గాంధీ అంతర్ రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్

### పొదెం వీరయ్య యువసేన ఆధ్వర్యంలో

### క్రికెట్ పోటీల పోస్టర్ ను విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే వీరయ్య




భద్రాచలం(ప్రశ్న న్యూస్) భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య యువసేన ఆధ్వర్యంలో మార్చి 3 నుంచి రాజీవ్ గాంధీ 3వ అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ క్రికెట్ పోటీల నిర్వహణకు సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం భద్రాచలం మాజీ శాసనసభ్యులు,కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు పొదెం వీరయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ పేరు మీద నిర్వహిస్తున్న ఈ అంతరాష్ట్ర క్రికెట్ పోటీలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. క్రీడల అభివృద్ధికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడగం శ్రీనివాస్, చింతిరాల రవికుమార్,నక్క వెంకన్న,అడబాల వెంకటేశ్వరరావు, వరుణ్ తదితరులు పాల్గొన్నారు

### టోర్నీలో విజేతకు రూ.50 వేలు నగదు పురస్కారం

రాజీవ్ గాంధీ మూడవ అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ లో విజేతకు రూ.50 వేలు రన్నర్స్ కు రూ.25,000 వేలు మాన్ అఫ్ ది సిరీస్ కు రూ.5000 వేలు ప్రతి మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును ఇస్తున్నట్లు రాజీవ్ గాంధీ మూడవ అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు పొదెం వీరయ్య యువసేన అధ్యక్షులు టిపిసిసి ఎస్టీ డిపార్ట్మెంట్ స్టేట్ కోఆర్డినేటర్ తెల్లం నరేష్ బసవరాజు తెలిపారు టెన్నిస్ బాల్ తో మ్యాచులు జరుగుతాయని వెల్లడించారు. టోర్నమెంట్లో ఆడుటకు ఆసక్తి గల క్రికెట్ జట్లు ఫిబ్రవరి 28 నాటికి తమ ఎంట్రీ ఫీజును 9493674170, 9951236540 నంబర్లకు ఫోన్ పే ద్వారా పంపించాలని ఆయన సూచించారు

## కర్మిక హక్కుల సాధనకు పోరుబాటే శరణ్యం: శాంత్ కుమార్




అమీర్ పేట్ (ప్రజాప్రశ్నా) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల నిరంకుశ పాలనలో కార్మికుల హక్కులను అణచివేసే ధోరణికి వ్యతిరేకంగా శుక్రవారం నాడు దేశవ్యాప్తంగా నిర్వహించిన కార్మికుల సార్వాత్రిక సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు పాల్గోని తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ ఆద్వర్యంలో బ్రాంచ్ సభ్యులు పాల్గోని తమ నిరసనను తెలిపారు. ఈ సందర్బంగ రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్ర తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు, రాష్ట్ర కోశాధికారి కామ్రేడ్ శాంత్ కుమార్ మాట్లాడుతు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాన్ని తీవ్రంగా ఖండించాలని పిలుపు నిచ్చారు. కార్మికుల శ్రమదోపిడికి పాల్పడుతు కార్మికుల హక్కులను హరిస్తున్న ప్రభుత్వ విధానాలపై పోరాడేందుకు సిద్దమవ్వాలని కోరారు.

ఈ సందర్బంగా సార్వాత్రిక సమ్మెకు దారి తీసిన ప్రదాన డిమాండ్లపై మాట్లాడుతు వైద్యవిధాన పరిషత్ ను రద్దు చేసి డైరెక్టర్ ఆప్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ గా మార్చాలని, డైరెక్టర్ పబ్లిక్ హెల్త్, డియంఈ, టీవిస్ వివిపీ పరిధిలోని ఆస్పత్రులలో ఖాళీగా ఉన్న ప్రమోషన్ పోస్టులను భర్తీ చేయాలని, సీపీఎస్ విధానం రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతన్నాన్ని అమలు చేస్తు ఏజన్సీ వ్యవస్థను రద్దు చేసి నేరుగా ప్రభుత్వమే వేతనాలివ్వాలని, వెంటనే పీఅర్సీ అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేసి కార్మిక చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సభ్యులు, మహబుబ్ అలీ, నాగేష్, ఖాధర్, యాసీన్, శ్రావన్, గంగాధర్, బారతమ్మ, విజయలక్ష్మి, అక్బరీబేగం, జ్ఞానేశ్వరీ, తదితరులు పాల్గోన్నారు.

# వైన్స్ ల లొల్లి

# తాగుబోతులకు న్యూసెన్స్‌గా మారింది.?

- ఎక్సైజ్ యాక్టు ప్రకారం ఇద్దరికీ లైసెన్స్ లు పొందారు - గతంలో కంటోన్మెంట్ బోర్డు పరిధిలో బార్ అండ్ రెస్టారెంట్లు
- సదరు వైన్స్ యాజిమాని ఉజ్జయిని వైన్స్ బోర్డు యాక్ట్ ను ఉల్లంఘించిందని ఆరోపణలు
- మరుగు దొడ్ల సౌకర్యం బాగా లేదని ఎన్.ఓ.సి ఇవ్వని దాఖలాలు ఉన్నాయి
- బోర్డుకి నయాపైసా ట్యాక్స్ లేకుండా కంటైనర్ లో మద్యం విక్రయాలపై గుస్సుమన్న గడ్డం





**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** ఎక్సైజ్, కంటోన్మెంట్ నిబంధనలకు లోబడి కంటోన్మెంట్ లోని బాపూజీ నగర్ లో ఉన్న సాయి వైన్స్ ను నిర్వహిస్తున్నట్లు వైన్స్ యజమాని గడ్డం రాజు యాదవ్ అన్నారు.. కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలన్న 2006 యాక్ట్ ప్రకారం భవన నిర్మాణాల కోసం అనుమతులు తప్పనిసరి.ఒక వేళ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతే అక్రమనిర్మాణం కింద 2006 యాక్ట్ ప్రకారం 248 నోటిసులు జారీ చేస్తారు.కానీ ఇక్కడ మాత్రం తాత్కాలిక నిర్మాణం చేపట్టినందుకు 277 సెక్షన్ కింద నోటీసులు జారీ చేస్తూ నేల రోజుల వ్యవధిలో కంటోన్మెంట్ అధికారులకు సమాధానం చెప్పాలి.లేని పక్షంలో బోర్డు అధికారులు ఏ నిర్ణయంఅయిన తీసుకోవచ్చు.అనుమతి నిరాకరించి, అలాగే సదరు వైన్ షాప్ యజమాని మాట్లాడుతూ నోటీసులు ఇచ్చినప్పటికీ కొందరు స్థానిక రాజకీయ నాయకుల అండదండలతో ఉజ్జయిని వైన్స్ ను యదేచ్ఛగా నడుపుతున్నారని ఆరోపించారు.. ఉజ్జయిని వైన్స్ లో పర్మిట్ రూమ్ లేదని, కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవని,బోర్డు అధికారులు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారని గడ్డం రాజు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. కంటైనర్ లో వైన్స్ నిర్వహిస్తూ ఖాళీ ప్రదేశంలో మందు బాబులకు ఎలాంటి అనుమతులు లేకుండా సిట్టింగ్ ఏర్పాటు చేశారని, పక్కనే ఉన్న బాపూజీ నగర్ నాలాలో గతంలో బోయిన్ పల్లి కి చెందిన వ్యక్తి తాగిన మత్తులో అందులో పడి మరణించాడు. ఈ నేపథ్యంలో ఎవరైనా అదుపు తప్పితే నాళలో పడి మరణిస్తే బాధ్యులు ఎవరని ఆయన నిలదీశారు.రహదారి పక్కనే మద్యం దుకాణం ఉండడంతో రహదారిపై వెళ్లే వారికి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గొడవలు జరుగుతున్న పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఎక్సైజ్ అధికారులు కంటోన్మెంట్ అధికార యంత్రాంగం నోటీసులు ఇచ్చినప్పటికీ చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని, వెంటనే కంటోన్మెంట్ చట్ట ప్రకారం ఖాళీ ప్రదేశంలో మద్యం షాపు నిర్వహించే అనుమతి లేని పక్షంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రాజు యాదవ్ డిమాండ్ చేశారు.ఇప్పటికే నోటీసులు జారీ చేసినప్పటికీ చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని అన్నారు.

**కిరణ్ గౌడ్ వివరణ:**

ఇదే విషయమై ఉజ్జయిని వైన్స్ యజమాని కిరణ్ గౌడ్ మాట్లాడుతూ ఎక్సైజ్ టెండర్ ప్రక్రియలో పాల్గొని తాము నియమ నిబంధనలకు లోబడి వైన్స్ నడుపుతున్నామని స్పష్టం చేశారు.కొంతమంది దురుద్దేశంతో తమ వ్యాపారాన్ని విచ్ఛిన్నం చేసేందుకు పనిగట్టుకుని తమపై ఆరోపణలు చేస్తున్నారని వారు చేస్తున్న ఆరోపణ లన్నీ అవాస్తవాలని కొట్టి పారేశారు.తమకు ఎక్సైజ్ తో పాటు కంటోన్మెంట్ నుండి అన్ని రకాల అనుమతులు ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తాము మద్యం దుకాణాన్నినిర్వహిస్తున్నామని, కంటైనర్ లో మద్యం దుకాణం అమ్ముకునే అవకాశాన్ని ఎక్సైజ్ శాఖనే ఇచ్చిందని తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు అధికారులు తమకు నోటీసులు ఇచ్చిన మాట వాస్తవమేనని అందుకు తాము వివరణ కూడా ఇచ్చినట్లు ఆయనపేర్కొన్నారు. నియమ నిబంధనలకు లోబడే మద్యం దుకాణం నిర్వహిస్తున్నట్లు, తమ వ్యాపారం విషయంలో గిట్టని వారే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నట్లు తెలిపారు.నాలా పక్కనే మద్యం దుకాణం ఉన్నప్పటికీ నాల చుట్టు రేకుల షెడ్డు వేసి మందుబాబులకు ఇబ్బంది లేకుండా రక్షణ కల్పిస్తున్నామని వెల్లడించారు. ఇలాంటి ఆరోపణలు చేసేవారు చాలామంది ఉంటారని తాను న్యాయబద్ధంగానే చట్టరీత్యా మద్యం దుకాణాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.గిట్టని వాళ్ళు చేసే పనికి తాము స్పందించాల్సిన అవసరం లేదు.ఇలాంటి కృత్రిమ ఇబ్బందులు సృష్టించేవాళ్లకు కిరణ్ గౌడ్ ఓసలహా ఇచ్చారు.ఒకవేళ తమ తప్పు ఎక్కడైన ఉంటే ఎక్సైజ్ అధికారులు, బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్, కోర్టుకు వెళ్లొచ్చుఅని ఉచిత సలహా ఇచ్చారు.తప్పు చేయని మాకు భయం లేదని, కోట్ల రూపాయలు ఖర్చు చేసి వ్యాపారం నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తున్నట్లు కిరణ్ పేర్కొన్నారు.

## బాచుపల్లిలో ఆల్ ట్రేడ్ యూనియన్స్ నిరసన ర్యాలీ



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె సందర్భంగా ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం బాచుపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో బాచుపల్లి మెయిన్ రోడ్ బొల్లారం చౌరస్తాలో నిరసన ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి, ఐఎన్టియుసి, సిఐటియు, ఏఐసిటియు నాయకులు కె. యేసురత్నం, వి.కోటేశ్వరరావు, ఎం.చంద్రశేఖర్, వై. రాంబాబులు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి కార్పొరేట్ మద్దతు విధానాలను ప్రతిఘటించే పద్ధతుల్లో దేశవ్యాప్తంగా సమ్మె గ్రామీణ బంద్‌లో కార్మికులు రైతాంగం వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని, కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు పూర్తయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడం లేదని విమర్శించారు. భారత్ వెలిగిపోతుంది... అచ్చా దిన్ ఆయేగా విశ్వగురు ఆత్మ నిర్భర్ భారత్ మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చినా ఏమీ ఒరగడం లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలని తెగ నమ్ముతుందని, సహజ వనరులను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తుండటం దుర్మార్గమని మండిపడ్డారు. సమ్మె హక్కు కాలరాస్తున్నారని, కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ కార్మికులను పెట్టుబడిదారులకు బానిసలుగా మార్చే పద్ధతుల్లో తెచ్చారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కొద్దో గొప్పో ఉపాధి దొరుకుతుందంటే అది ప్రజా పోరాటాలతో పాటు పార్లమెంట్‌లో వామపక్షాల కృషి వల్ల వచ్చిన ఉపాధి హామీ పథకం వల్లనే అన్నారు. ప్రతి వ్యక్తికి 200 రోజుల పని రోజువారి వేతనం 600 రూపాయలు ఇవ్వాలన్న డిమాండ్‌ను లెక్క చేయడం లేదని, దళితులు గిరిజనులు బలహీన వర్గాలు 40 సంవత్సరాల నుండి కొనసాగుతున్న స్కీములను బలోపేతం చేయడం లేదన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటకు వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర నిర్ణయించే విధంగా చట్టబద్ధత కల్పించాలన్నారు. హక్కులకై పోరాడే వారిపై నిర్బంధం ప్రయోగిస్తూ ఉప లాంటి చట్టాలను ప్రయోగించి నిర్బంధిస్తున్నారన్నారు. భారత రాజ్యాంగాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజస్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ బిజెపి తన ఎజెండాను ముందుకు తీసుకెళ్తుందని, నిరుద్యోగం, ధరల పెరుగుదల, పేదరికం ఆకలి మొదలైన కీలక అంశాలను ప్రజల దృష్టి నుండి మరల్చడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మతతత్వ శక్తి ఇప్పుడు రామాలయం నిర్మాణం ప్రారంభోత్సవం అక్షింతల పంపిణీ కార్యక్రమాలు ముందుకు తెచ్చిందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి కోసమే ఇలాంటి స్వార్థపూరిత ప్రయత్నాలు చేస్తుందని కావున కార్మికులు రైతులు కూలీలు సాధారణ ప్రజానీకం అర్థం చేసుకుని దీనిని ప్రతిఘటించాలని, ఈ సమ్మె గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా అన్ని వర్గాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారని, ఇకనైనా బిజెపి మోడీ ప్రభుత్వం ప్రజల జీవన పరిస్థితుల మెరుగుదలపై, దేశ సౌభాగ్యం కోసం, సౌభ్రాతృత్వం కోసం, ఆర్థిక స్వావలంభన కోసం భారత రాజ్యాంగాన్ని లౌకిక వాదాన్ని పటిష్టం చేసేందుకు కృషి చేయాలని తెలియజేశారు. ఏఐటియుసి నాయకులు పాలబిందెల శ్రీనివాస్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు ఏఐటియుసి మేడ్చల్ జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాస్, పి.ఎంఎన్ రెడ్డి, పి.స్వామి, నారాయణ , ఆశి యాదయ్య, మోహన్ రెడ్డి, రైతు సంఘం నాయకులు బ్రహ్మానందం, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్‌లో జోరుగా చేరికలు

### - పట్నం దంపతులతో పాటు అల్లు అర్జున్ మామ - హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ చేరిక



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో బీఆర్ఎస్ కు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. కీలక నేతల ఒక్కొక్కరూ పార్టీని వీడుతున్నారు. కాంగ్రెస్ కండువాలు కప్పుకుంటున్నారు. టాలీవుడ్ హీరో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. తనకు బీఆర్ఎస్ అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు తన సొంతగూటికి చేరానని గతంలో యూత్ కాంగ్రెస్ లో పనిచేశానని చంద్రశేఖర్ రెడ్డి చెబుతున్నారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున హైదరాబాద్ శివార్లలో ఇబ్రహీంపట్నం లేదా మరో నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని అనుకున్నారు. కానీ చాన్స్ లభించలేదు. ఇటీవల ఎన్నికల్లో నాగార్జున సాగర్ టిక్కెట్ ఆశించారు. తనకు టిక్కెట్ ఇస్తే తన అల్లుడు అల్లు అర్జున్ కూడా ప్రచారం చేస్తారని మీడియా ఇంటర్వ్యూల్లో చెప్పారు.



అయితే ఆయనకు అవకాశం దక్కలేదు. ఇప్పుడు కాంగ్రెస్ లో చేరారు. ఆయన మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు ఆసక్తితోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లుగా తెలుస్తోంది. పార్టీ ఎలాంటి బాధ్యతలు ఇచ్చినా ఎలాంటి ఆదేశాలు ఇచ్చినా పాటిస్తానని చంద్రశేఖర్ రెడ్డి అంటున్నారు. హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వికారాబాద్ జడ్ పి చైర్మన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బొంతు రామ్మోహన్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్ని బిఆర్ఎస్ నుంచి హైదరాబాద్ మేయర్ గా సేవలందించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఉప్పల్ నియోజకవర్గం సీటు ఇవ్వాలని బిఆర్ఎస్ అధిష్టానాన్ని అడిగినా ఆయనకు టికెట్ దక్కలేదు. దీంతో బిఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి బొంతు కాంగ్రెస్ లో చేరారు.జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య కూడా కాంగ్రెస్ లో చేరాలని నిర్ణయించుకున్నారు. గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో రెండు సీట్లకే పిరమితమయింది. అందుకే పార్లమెంట్ ఎన్నికల నాటికి పుంజుకోవాలన్న లక్ష్యంతో ఇతర పార్టీల నేతలను ఆకర్షిస్తున్నారు. చాలా మంది నేతలు కాంగ్రెస్ లోకి చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. పార్టీలో చేరిన వారిలో పట్నం మహేందర్ రెడ్డి చేవెళ్లే నుంచి పార్లమెంట్ కు పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి.పార్టీలో చేరిన తర్వాత నేతలు మర్యాదపూర్వకంగా సీఎం రేవంత్ ను కలిశారు.

# కేజ్రీవాల్ విశ్వాస పరీక్ష

దాటవేస్తున్నారు. ఇప్పటికే 6 సార్లు నోటీసులు ఇచ్చినా విచారణకు కేజ్రీవాల్ హాజరు కాకపోవడంతో ఆయనను అరెస్ట్ చేసేందుకు ఈడీ అధికారులు సిద్ధం అవుతున్నారు. ఈ క్రమంలోనే కేజ్రీవాల్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ అసెంబ్లీలో బల నిరూపణ కోసం విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఢిల్లీ అసెంబ్లీలో నిన్న సీఎం కేజ్రీవాల్ విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం సభ నేటికి వాయిదా పడింది. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన తీర్మానంపై శనివారం ఢిల్లీ శాసనసభలో చర్చ జరగనుంది. ఈ క్రమంలోనే తీర్మానాన్ని ప్రవేశపెట్టిన కేజ్రీవాల్ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని ఉద్దేశించి తీవ్ర విమర్శలు చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ తప్పుడు కేసులు పెట్టి దేశంలోని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో పార్టీలను విడగొట్టి ప్రభుత్వాలను కూలగొట్టేందుకు ప్రయత్నాలు చేస్తోందని తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

ఢిల్లీ మద్యం పాలసీ కేసు పేరు చెప్పి ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులను అరెస్టు చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోందని కేజ్రీవాల్ ఆరోపించారు. ఢిల్లీ ఎన్నికల్లో ఎప్పటికీ గెలవలేమని తెలుసుకున్న బీజేపీ తమ పార్టీ ఎమ్మెల్యేలను కొనేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలోనే తమ పార్టీ ఎమ్మెల్యేలు ఎవరూ విడిపోలేదని వారందరూ తనతోనే ఉన్నారని ఢిల్లీ ప్రజలతో పాటు దేశం మొత్తానికి చూపించేందుకే తాను ఈ విశ్వాస పరీక్ష తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టినట్లు కేజ్రీవాల్ స్పష్టం చేశారు. అయితే ఇటీవలె ఢిల్లీ లిక్కర్ కేసులో ఆరోసారి కేజ్రీవాల్‌కు ఈడీ సమన్లు జారీ చేయగా ఈ సమయంలోనే విశ్వాస పరీక్షకు సిద్ధం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

అయితే ఎటు చూసినా ఢిల్లీ అసెంబ్లీలో కేజ్రీవాల్ విశ్వాస పరీక్ష నెగ్గేలాగే కనిపిస్తున్నారు. ఢిల్లీ శాసనసభలో మొత్తం 70 స్థానాలు ఉండగా ఆమ్ ఆద్మీ పార్టీకి 62, బీజేపీకి 8 స్థానాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే కేజ్రీవాల్ గెలవడం సునాయసంగానే కనిపిస్తోంది. ఏదైనా అద్భుతం జరిగితే తప్ప ఢిల్లీ అసెంబ్లీలో పెట్టిన విశ్వాస పరీక్షలో కేజ్రీవాల్ నెగ్గడం ఖాయంగా కనిపిస్తోంది. ఇక ఢిల్లీ లిక్కర్ కేసులో కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేస్తారని ఊహాగానాలు వెలువడుతున్న వేళ ఆయన తీసుకున్న ఈ నిర్ణయం సంచలనంగా మారింది.

# కులగణన తీర్మానానికి తెలంగాణ అసెంబ్లీ ఆమోదం

తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. రెండ్రోజుల్లో బిల్లును ఆమోదించుకుందామని అన్నారు. అయితే, దీనిపై స్పందించిన మంత్రి పొన్నం కులగణనకు చిత్తశుద్ధి అవసరమని, బిల్లు కాదని అన్నారు. కాగా, ఈ తీర్మానంపై చర్చ అనంతరం సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు స్పీకర్ ప్రకటించారు. అనంతరం అసెంబ్లీ వాయిదా పడింది. శుక్రవారం ఇరిగేషన్ శాఖపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయనుంది.

### ప్రతిపక్ష నేతల వాదన ఇదీ

అసెంబ్లీలో కులగణన తీర్మానాన్ని తాము స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. కానీ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానంలో స్పష్టత లేదని దీనిపై క్లారిటీ ఇవ్వాలని అన్నారు. 'జనం, కులం అంటూ ద్వంద్వ వైఖరి కనిపిస్తోంది. జనగణన చేసే హక్కు రాష్ట్రాలకు లేదు. కులగణన మాత్రమే చేసే హక్కు ఉంటుంది. తీర్మానానికి చట్ట బద్ధత అయినా కల్పించాలి. లేదా న్యాయపరంగా అయినా ముందుకు వెళ్లాలి. ఎలాంటి చట్ట బద్ధత లేకుండా తీర్మానం పెడితే లాభం ఉండదు. కులగణన చేపట్టిన ఆయా రాష్ట్రాలు న్యాయపరంగా ఇబ్బందులు ఎదుర్కొన్నాయి.' అని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. అయితే, పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వానికి సూచించారు. తీర్మానం కాదు చట్టం చేయాలని అన్నారు. భవిష్యత్తులో న్యాయపరమైన చిక్కులు రాకుండా కులగణన చట్టం ఉండాలని, ఎలాంటి కోర్టు కేసులకూ అవకాశం ఉండకూడదని చెప్పారు. 'కులగణన పూర్తి కాగానే వెంటనే చట్టం చేస్తే బాగుంటుంది. ఈ ప్రక్రియ తర్వాత చట్టం ఎలాంటి పథకాలు అమలు చేయనుందో ముందే చెప్పాలి. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి.' అని పేర్కొన్నారు. ఎంబీసీలను మొదట గుర్తించినదే తెలంగాణ సీఎం కేసీఆర్ అని గంగుల ఈ సందర్భంగా అన్నారు. ఎంబీసీలకు మంత్రి పదవి ఇవ్వాలని.. బీసీ సబ్ ప్లాన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీహార్ లో ఇప్పటికే కుల గణన చేశారని, కానీ న్యాయపరమైన చిక్కులు వచ్చాయని గుర్తు చేశారు.

### సీఎం రేవంత్ కౌంటర్

ప్రతిపక్ష నేతల వ్యాఖ్యలకు సీఎం రేవంత్ కౌంటర్ ఇచ్చారు. బీసీ కులగణన విషయంలో ఎలాంటి అపోహలొద్దని బలహీన వర్గాలను బలోపేతం చేయడమే తమ ఉద్దేశమని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదని అన్నారు. మంచి కార్యక్రమం చేపట్టాలనే ఉద్దేశంతోనే ఈ తీర్మానాన్ని సభ ముందుకు తెచ్చామని వెల్లడించారు. గత ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను బయటపెట్టారా.? అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే బీసీ కులగణనపై మంత్రివర్గంలో తీర్మానం ప్రవేశపెట్టామని ఎవరూ అడగకుండానే సభలో ప్రవేశపెట్టామని అన్నారు. పాలితులుగా ఉన్న వారిని పాలకులుగా చేయడమే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు. జనాభాకు అనుగుణంగా నిధులు కేటాయించి వాళ్ల ఆర్థిక ప్రయోజనాలను నిలబెట్టాలని భావిస్తున్నట్లు చెప్పారు. 'కులగణనపై చర్చను ప్రతిపక్షం తప్పుదోవ పట్టిస్తోంది. కులగణనను అమలు చేసే క్రమంలో న్యాయ, చట్టపరమైన చిక్కులపై అనుమానం ఉంటే సూచనలివ్వండి. అంతేకానీ, తీర్మానానికే చట్టబద్ధత లేదన్నట్లుగా మాట్లాడడం మనందరికీ మంచిది కాదు. మేం రహస్యంగా ఏమీ చేయడం లేదు. ఈ తీర్మానంపై రాష్ట్ర జనాభాలో అరశాతం ఉన్న వాళ్లకు బాధ ఉండొచ్చు. రాష్ట్రాన్ని గుప్పిట్లో పెట్టుకున్నాం. లెక్కలు బయటకు వస్తే 50 శాతం జనాభా ఉన్న వాళ్లకు రాజ్యాధికారంలో ఎక్కడ భాగం ఇవ్వాల్సి వస్తుందోనన్న బాధ ఉంటుందేమో.? ఇప్పటికైనా ప్రధాన ప్రతిపక్ష నేత సభకు రావాలి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిత్తశుద్ధిపై మాకు ఎలాంటి అనుమానం లేదు. కానీ సహవాస దోషం అన్నట్టుగా కొంతమంది పక్కన కూర్చోవడంతో ఆయన్నూ తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇంత మంచి తీర్మానం చేసినప్పుడైనా దాన్ని స్వాగతించి సూచనలు చేయాల్సిందిగా కోరుతున్నాం. సహేతుకమైన సూచనలను మేం పరిగణలోకి తీసుకుంటాం.' అని రేవంత్ స్పష్టం చేశారు.

# జనాభాలో అర శాతం ఉన్న వారికి బాధ ఉండొచ్చేమో

చేపట్టాలనే ఉద్దేశంతోనే ఈ తీర్మానాన్ని సభ ముందుకు తెచ్చామని వెల్లడించారు. గత ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను బయటపెట్టారా.? అని ప్రశ్నించారు.

### పాలితులను పాలకులను చేయడమే లక్ష్యం

తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే బీసీ కులగణనపై మంత్రివర్గంలో తీర్మానం ప్రవేశపెట్టామని ఎవరూ అడగకుండానే సభలో ప్రవేశపెట్టామని సీఎం రేవంత్ అన్నారు. పాలితులుగా ఉన్న వారిని పాలకులుగా చేయడమే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు. జనాభాకు అనుగుణంగా నిధులు కేటాయించి వాళ్ల ఆర్థిక ప్రయోజనాలను నిలబెట్టాలని భావిస్తున్నట్లు చెప్పారు. 'కులగణనపై చర్చను ప్రతిపక్షం తప్పుదోవ పట్టిస్తోంది. కులగణనను అమలు చేసే క్రమంలో న్యాయ, చట్టపరమైన చిక్కులపై అనుమానం ఉంటే సూచనలివ్వండి

. అంతేకానీ, తీర్మానానికే చట్టబద్ధత లేదన్నట్లుగా మాట్లాడడం మనందరికీ మంచిది కాదు. మేం రహస్యంగా ఏమీ చేయడం లేదు. ఈ తీర్మానంపై రాష్ట్ర జనాభాలో అరశాతం ఉన్న వాళ్లకు బాధ ఉండొచ్చు. రాష్ట్రాన్ని గుప్పిట్లో పెట్టుకున్నాం. లెక్కలు బయటకు వస్తే 50 శాతం జనాభా ఉన్న వాళ్లకు రాజ్యాధికారంలో ఎక్కడ భాగం ఇవ్వాల్సి వస్తుందోనన్న బాధ ఉంటుందేమో.?. ఇప్పటికైనా ప్రధాన ప్రతిపక్ష నేత సభకు రావాలి.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిత్తశుద్ధిపై మాకు ఎలాంటి అనుమానం లేదు. కానీ సహవాస దోషం అన్నట్టుగా కొంతమంది పక్కన కూర్చోవడంతో ఆయన్నూ తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇంత మంచి తీర్మానం చేసినప్పుడైనా దాన్ని స్వాగతించి సూచనలు చేయాల్సిందిగా కోరుతున్నాం. సహేతుకమైన సూచనలను మేం పరిగణలోకి తీసుకుంటాం.' అని రేవంత్ స్పష్టం చేశారు.

### మేనిఫెస్టోపై చర్చిద్దామా.?

కులగణనపై ప్రజలకు అనుమానం లేవనెత్తేలా విపక్షాల వ్యాఖ్యలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. చట్ట సభల్లో అన్ని కులాలకు న్యాయం చేసేందుకు కులగణన ప్రక్రియ చేపట్టామని అన్నారు. దీనిపై మాకు ఎలాంటి రాజకీయ దురుద్దేశాలు లేవని.. గతంలో కాంగ్రెస్ హయాంలో జస్టిస్ కమిటీ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.

ఈ సందర్భంగా ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. సమగ్ర కుటుంబ సర్వే చేశామని గొప్పలు చెప్పుకొనే బీఆర్ఎస్ నేతలు.. ఆ సర్వేను సభలో ప్రవేశపెట్టారా.? అని నిలదీశారు. 'మేనిఫెస్టోలపై ఓ రోజు చర్చిద్దాం. 2014, 2018, 2023లో పార్టీల మేనిఫెస్టోలపై ప్రత్యేకంగా చర్చిద్దాం. ఈ పదేళ్లు మీరేం చేశారు. ఈ 60 రోజుల్లో మేం ఏం చేశామో చర్చిద్దాం. సభలో తీర్మానం ప్రవేశపెట్టింది మేమే' అని సీఎం స్పష్టం చేశారు.

# నాణ్యమైన విద్య మన హక్కు అనేదే కొత్త నినాదం

పడుతున్నాం. మన పిల్లలు మెరుగైన ఉద్యోగాలు సాధించాలి. మంచి జీతాలు సంపాదించాలంటే నాణ్యమైన విద్య ద్వారానే ఇది సాధ్యం. అందుకోసం విద్యలో అంతర్జాతీయ ప్రమాణాలు ఉండాలి. ఈ ఒప్పందంతో దాదాపు 2 వేలకు పైగా కోర్సులు మన పాఠ్య ప్రణాళికలో పిల్లలకు అందుబాటులోకి వస్తున్నాయి. ప్రపంచ ప్రఖ్యాత కాలేజీలు ఎంఐటీ, ఎల్ఎస్ఈ, హార్వర్డ్ ఇంకా ప్రఖ్యాత కాలేజీల కోర్సులు కూడా దీని ద్వారా నేర్చుకోవచ్చు. వాళు కోర్సులు ఆఫర్ చేసి బోధిస్తారు. మన పిల్లలు ఆన్ లైన్ లో వాళ్లతో ఇంటరాక్ట్ అయి డౌట్స్ క్లారిఫికేషన్స్ జరుగుతాయి. అనంతరం నిర్వహించే పరీక్షల్లో పిల్లలకు వచ్చిన క్రెడిట్స్ మన పాఠ్య ప్రణాళికలో భాగం అవుతాయి. మన దగ్గర యూనివర్శిటీల్లో అందుబాటులో లేని కోర్సులు సైతం ఇక్కడ నేర్చుకునే అవకాశం ఉంటుంది.' అని సీఎం వివరించారు.

### సమూల మార్పులు

నాలుగున్నరేళ్లలో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చామని సీఎం జగన్ అన్నారు. 'మొదటిసారిగా ఇంగ్లీష్ మీడియం స్కూళ్లు ఏర్పాటు చేశాం. నాడు నేడుతో స్కూళ్ల రూపరేఖలు మార్చాం. పిల్లలను బడులకు తీసుకొచ్చే కార్యక్రమానికి స్ఫూర్తి కోసం అమ్మఒడి, గోరుముద్దతో మొదలు పెట్టాం. విద్యార్థులు పదో తరగతికి వచ్చే సరికి ఐబీ విద్యా విధానంలో బోధన అందించే దిశగా అడుగులు వేస్తున్నాం. ఐబీ వాళ్లతో ఒప్పందం చేసుకున్నాం. 2035 నాటికి ఏకంగా మన పిల్లలు ఐబీలో పరీక్షలు రాసే స్థాయికి ఎదుగుతారు. 6వ తరగతి నుంచి ప్రతి తరగతి గదిని డిజిటలైజ్ చేస్తూ ఐఎఫ్ బీలను ప్రతి క్లాస్ రూంలో ఏర్పాటు చేస్తున్నాం. బైజూస్ కంటెంట్ అనుసంధానం చేశాం. ప్రతి ప్రభుత్వ స్కూల్లో బైలింగువల్ టెక్ట్స్ బుక్స్ (ఓ పేజీ ఇంగ్లీష్, ఓ పేజీ తెలుగు) అందుబాటులోకి తెచ్చాం. ప్రతి ఏటా విద్యా సంవత్సరం జూన్ - జులైలోనూ అలాగే విద్యా సంవత్సరం చివర్లోనూ వసతి దీవెన అందిస్తున్నాం. ఉద్యోగాల సాధనే ధ్యేయంగా పాఠ్య ప్రణాళికలో మార్పులు తెచ్చాం. ధ్దాదాపు 30 శాతం స్కిల్ ఓరియెంటెడ్ గా మార్పులు చెందాయి.' అని వివరించారు.

### 12 లక్షల మందికి లబ్ధి

ఏపీ ప్రభుత్వం 'ఎడెక్స్'తో ఒప్పందంతో దాదాపు 12 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. విద్యార్థులు వరల్డ్ క్లాస్ వర్శిటీలు, ఇతర విద్యా సంస్థలు అందించే 2 వేలకు పైగా ఎడెక్స్ ఆన్ లైన్ కోర్సులను, రెగ్యులర్ కోర్సులతో పాటుగా ఉచితంగా చదువుకోవచ్చు. అనంతరం ఎడెక్స్, అంతర్జాతీయ వర్శిటీల నుంచి సర్టిఫికెట్లు అందుకుంటారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. విదేశాలకు వెళ్లి అక్కడి మేటి కాలేజీల్లో చదువుకోలేని ఎంతో మంది విద్యార్థులకు మేలు చేకూరనుందని ఎడెక్స్ కోర్సులకు అంతర్జాతీయ వర్శిటీలే ఆన్ లైన్ లో ఎగ్జామ్స్ నిర్వహించి సర్టిఫికెట్లు అందిస్తాయని పేర్కొన్నాయి.

# ఎన్నికల వేళ చంద్రబాబు రాజశ్యామల యాగం

మొదటి రోజు జరిగిన పూజా కార్యక్రమాలు, యాగ క్రతువులో చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి పాల్గొన్నారు. 50 మంది రిత్వికులు యాగ నిర్వహణలో పాల్గొన్నారు. రాజశ్యామల యాగంలో భాగంగా మూడు రోజుల పాటు పలు రకాల పూజలు, క్రతువులు నిర్వహించనున్నారు. ఆదివారం పూర్ణాహుతితో యాగం ముగియనుంది. ఈ రాజ శ్యామల యాగాన్ని విజయాన్ని అందుకోవాలని, శత్రువులు క్షీణించాలని, రాజ్యలక్ష్మి శాశ్వతంగా ఉండాలని నిర్వహిస్తారు. విజయం సిద్ధించేలా చేయమని శ్యామలాదేవిని అంటే అమ్మవారిని ప్రసన్నం చేసుకోవడానికి యాగాన్ని నిర్వహిస్తారు. ముఖ్యంగా రాజకీయాలలో ఉన్నవారు అధికారం కోసం చేసే యాగం ఈ రాజ శ్యామల యాగం. టిడిపి అధినేత చంద్రబాబు మాత్రమే కాకుండా, గతంలో ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా రాజశ్యామల యాగాన్ని చేశారు. విశాఖపట్టణంలోని శారదాపీఠం వార్షిక ఉత్సవాలలో ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్న సమయంలో అక్కడ ఉన్న రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. ఆపై రాజశ్యామల యాగాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. రాజశ్యామల యాగాన్ని ఎన్నికలకు ముందు చేయడం ముఖ్యంగా ప్రత్యర్థులను బలహీనం చేయడానికేనని ఈ యాగం గురించి తెలిసిన పండితులు చెబుతున్నారు. ఏపీలో వైయస్ జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబు మధ్య హోరాహోరీగా ప్రచ్ఛన్న సమరం కొనసాగుతున్న వేళ జగన్ ను గద్దె దించాలని దృఢ సంకల్పంతో ఉన్న చంద్రబాబు ఈ క్రమంలోనే రాజ శ్యామల యాగం చేయడం ప్రస్తుతం ఆసక్తిగా మారింది.

# బీజేపీతో టచ్‌లో 8 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఒక్కటి కూడా గెలిచే అవకాశం లేదన్నారు.

### బీజేపీ గెలిచి ఉంటే ఈ పాటికి జైలుకే

బీఆర్ఎస్‌కు ఎంపీ అభ్యర్థులు లేరని, ఉన్న వాళ్లు పక్క చూపులు చూస్తున్నారన్నారు. ఎంపీకి పోటీ చేయమని అభ్యర్థులను కేసీఆర్ బతిమలాడుతున్నారన్నారు. కేసీఆర్ అవినీతిని వ్యతిరేకించి ఎవరు హరీష్ రావుతో సహా బీజేపీలోకి వస్తామని అంటే ఆహ్వానిస్తామన్నారు. బీఆర్ఎస్ కాంగ్రెస్‌కు అవగాహన ఒప్పందం ఉందన్నారు. అందుకే బీఆర్ఎస్ ఇన్ని స్కాంలు బయటపడుతున్న చర్యలు కాంగ్రెస్ చర్యలు తీసుకోవట్లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి ఉంటే కేటీఆర్, కేసీఆర్ ఇప్పటికే జైలులో ఉండేవాళ్లన్నారు. గ్రౌండ్ లెవెల్‌లో కాంగ్రెస్‌పై వ్యతిరేకత వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు ప్రజలు బాధపడుతున్నారన్నారు.

### గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం

కర్ణాటకలోనే కాదు తెలంగాణలో సైతం గ్యారంటీల పేరుతో మోసం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్‌కి ఎన్ని సీట్లు వస్తాయనేది ఆ పార్టీ నేతలే చెప్పాలన్నారు. కేఏ పాల్ కూడా 17సీట్లు గెలుస్తాం అనే ధీమాతో ఉన్నారన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాముడు మోడీ ఒక్కవైపు , రజాకార్లు, ఎంఐఎం, బీఆర్ఎస్ ఒక వైపు ఉన్నాయన్నారు. దేవుడిని రాముడిని నమ్మే వాళ్లు బీజేపీకి ఓటేస్తారన్నారు. బీఆర్ఎస్ అవినీతి అంతా కాగ్ రిపోర్ట్ ద్వారా బయట పడిందని బండి సంజయ్ చెప్పారు. కాళేశ్వరంపై సెంట్రల్ కమిటీ చాలా స్పష్టంగా నివేదిక ఇచ్చిందని తెలిపారు. కాళేశ్వరం పనికి రాదని చెప్పిందని అన్నారు. ప్రజా సమస్యలు ఏమీ లేనట్లు ఒక నది జలాల విషయం పట్టుకుని బీఆర్ఎస్, కాంగ్రెస్ విమర్శలు చేసుకుంటున్నాయని చెప్పారు.

### కేసీఆర్ అవినీతిని వ్యతిరేకించి వస్తే హరీష్ రావుకు బీజేపీలోకి ఆహ్వానం

అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని బహిష్కరించిన పార్టీని ప్రజలే బహిష్కరిస్తారన్నారు. ఏ ప్రభుత్వం అయిన ఐదు ఏళ్లు ఉండాలని కోరుకుంటామన్నారు. ఇచ్చిన వాగ్దానాలు పూర్తి చేయకుంటే ప్రజలే కాంగ్రెస్‌కి బుద్ధి చెప్తారని బండి సంజయ్ వెల్లడించారు. రేవంత్ రెడ్డి ఇంతకు ముందు కూడా బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనని ఆరోపించారు అప్పుడు కూడా కాళేశ్వరంపై సీబీఐ విచారణ డిమాండ్ చేశారు అప్పుడెందుకు సీబీఐ ఎంక్వైరీ అడిగారు ఇప్పుడెందుకు వెనక్కి తగ్గుతున్నారని ప్రశ్నించారు. తాము హైదరాబాద్ పార్లమెంట్ సీటుపై కూడా దృష్టి పెట్టామని తెలిపారు. కేసీఆర్ అవినీతిని వ్యతిరేకించి వస్తే హరీశ్ రావును బీజేపీలోకి తీసుకుంటామని చెప్పారు.

# అవినీతి చిట్టా దొరికింది, ఏ ఒక్కరినీ వదిలిపెట్టం

చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రయోజనాలు ఎక్కువ చేసి చూపి, ఖర్చులేమో తక్కువ చూపారని కానీ వాస్తవంగా రూపాయి వ్యయంపై వచ్చే ఆదాయం 52 పైసలే మాత్రమేనని కాగ్ స్పష్టం చేసిందన్నారు మంత్రి జూపల్లి. సమగ్ర ప్రాజెక్టు నివేదికలో ధరల పెరుగుదల వర్తింపు సహా పలు అంశాలను చూపకుండా ఆ తర్వాత పెంచారని కాగ్ పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. అంతేకాకుండా గుత్తేదారులకు ప్రయోజనం చేకూరేలా వ్యవహరించారని మండిపడ్డారు.

గొర్రెల పంపిణీ పథకంలో గోల్‌మాల్, ఇసుక తవ్వకాల్లో అక్రమాలు, ఆసరా పింఛన్ల పంపిణీలో అవకతవకలు, దుబారా ఖర్చులు స్థానిక సంస్థలు, రెవెన్యూ ఆదాయం వంటి అంశాలపై వేల కోట్ల నిధుల దుర్వినియోగం జరిగినట్లు కాగ్ నివేదిక బహిర్గతం చేసిందని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

గొర్రెల పంపిణీ పథకంలో ఇప్పటికే ఏసీబీ విచారణ కొనసాగుతుందని వందల కోట్ల అక్రమాలు జరిగినట్లు కాగ్ నివేదిక బహిర్గతం చేసిందన్నారు. గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అక్రమాలు చూస్తే విస్తుపోయేలా ఉన్నాయన్నారు. బైక్‌లు, కార్లు, అంబులెన్స్‌లు, ఆటోల్లో గొర్రెలను తరలించినట్లు కాగ్ నివేదిక పేర్కొందని తెలిపారు. సీయం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన వెంటనే.. కేసీఆర్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై ఏసీబీ, విజిలెన్స్ విచారణకు ఆదేశించిందని, విచారణ కోనసాగుతోందన్నారు

. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో జరిగిన వేల కోట్ల రూపాయాల కుంభకోణంపై జ్యుడిషియల్ విచారణ జరుపుతామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాగ్ రిపోర్టు ఆధారంగా బీఆర్ఎస్ హయంలో జరిగిన వేలాది కోట్ల అవినీతి, అక్రమాలపై విచారణ జరుపుతామని తప్పు చేసిన ఏ ఒక్కరినీ కూడా వదలబోమని మంత్రి స్పష్టం చేశారు.

# మేడారం జాతరలో ఏఐ వినియోగం

ఉపయోగించనున్నారు. అంతేకాదు ఎక్కడికక్కడ క్రౌడ్ కౌంటింగ్ కెమెరాలను ఏర్పాటు చేసి ఎంతమంది భక్తులు అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు లెక్కించనున్నారు. గద్దెల చుట్టూ క్రౌడ్ కౌంటింగ్ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. డ్రోన్లతో నిరంతరం నిఘా నిర్వహించడంతోపాటు, మేడారం జాతర జరిగే ప్రదేశమంతా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బందులు లేకుండా, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టనున్నారు. ఇక మేడారం జాతరకు వచ్చే వాహనాల సంఖ్యను తెలుసుకోవడానికి ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ కెమెరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వీటిని పార్కింగ్ ప్రదేశాలలో పెట్టి ఎన్ని వాహనాలు జాతరకు వస్తాయో లెక్కించనున్నారు. ఇప్పటివరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు పట్టణ శివారు గట్టమ్మ ఆలయం నుండి మేడారం జాతర జరిగే ప్రదేశాల వరకు మొత్తం 500 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.వీటిని నిరంతరం పర్యవేక్షించడం కోసం మేడారంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశారు. ఎక్కడ ఏం జరిగినా, చీమ చిటుక్కుమన్నా తెలుసుకునేలా అన్ని ఏర్పాట్లు చేశారు. దొంగతనాలు, ఘర్షణలు, ప్రమాదాలు, ట్రాఫిక్ ఇబ్బందులను తెలుసుకొని ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించనున్నారు. ఇక జాతరలో తప్పిపోయిన వారి కోసం ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేసి, జాతర విశేషాలతో పాటు, స్క్రీన్ లపై తప్పిపోయిన వారి వివరాలను ఫోటోలను ప్రదర్శించనున్నారు.గగనతలం నుంచి మేడారం జాతర పరిస్థితులను అంచనా వేయడం కోసం డ్రోన్ కెమెరాలను ఉపయోగించనున్నారు. ఐదు డ్రోన్ కెమెరాలతో మేడారం జాతరను పోలీస్ శాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. మొత్తంగా ఈసారి మేడారం జాతరను పకడ్బందీగా నిర్వహించడానికి పోలీస్ శాఖ సన్నద్ధమైంది.

# నలుగురు బైకు దొంగలు అరెస్టు

**రామచంద్రపురం** రామచంద్రపురం చుట్టుపక్కల ప్రాంతాల్లో మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు రామచంద్రపురం డిఎస్పి బి రామకృష్ణ మీడియాకు వెల్లడించారు. సందర్భంగా డిఎస్పి రామకృష్ణ మాట్లాడుతూ కొంతకాలంగా రామచంద్రపురం పరిసర ప్రాంతాల్లో మోటార్ సైకిల్ దొంగతనాలు జరుగుతుండడంతో జిల్లా ఎస్పీ శ్రీధర్ ఆదేశాల మేరకు నిఘా ముమ్మరం చేయడం జరిగిందన్నారు. సీఐ దొరరాజు ఎస్ఐ సురేష్ బాబు మరి కొంతమంది కానిస్టేబుల్ తో నిఘాను ముమ్మరం చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే రామచంద్రపురం పట్టణానికి చెందిన నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని వారు వద్దనుండి 17 మోటార్ సైకిల్ స్వాధీనం పరుచుకొని కోర్టుకు హాజరు పరిచినట్లు డిఎస్పి వెల్లడించారు. ఈ మోటార్ సైకిల్ విలువ బహిరంగ మార్కెట్లో సుమారు 11 లక్షల 45 వేల రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ శ్రీధర్ బాబు అభినందించారని డిఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిఐ దొరరాజు ఎస్పై సురేష్ బాబు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత కార్మిక సంఘాల సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో

**పరవాడ** మండల కేంద్రమైన పరవాడలో శుక్రవారం భారత కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మెలో భాగంగా సినిమా హాల్ జంక్షన్లో సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికుల సమగ్ర చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వం మతతత్వ విధానాల నశించాలని వ్యవసాయానికి గిట్టుబాటు ధర కల్పించాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు కార్మిక చట్టాలను 44 చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా కుదిరించడం దుర్మార్గమైన చర్యని ఆయన మండిపడ్డారు రవాణా రంగ కార్మికులపై ఉరితాడు లాంటి బిఎన్ఎస్ చట్టాన్ని రద్దు చేయాలని ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ ఆందోళన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ ఎన్ గురునాధరావు జి శ్రీను ఆర్ కన్నబాబు పైలా అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రానికి మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి..

**బుచ్చిరెడ్డిపాలెం** రాబోయే ఎన్నికల్లో పేదవాళ్ళకి బలిసిన వాళ్ళకి పోటీ జరగబోతోంది, వచ్చే ఎన్నికల్లో మరల ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి శుక్రవారం ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేదవాళ్ళకి ధనవంతులకి మధ్య పోటీ జరగబోతోంది అబద్దాలకు అభివృద్ధికి మధ్య పోటీ జరగబోతోంది జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మేనిఫెస్టోలో చెప్పిన విధంగా గాని చెప్పిన వాగ్దానాలు అన్ని కూడా అమలు చేస్తూ,పేదల పెన్నిధిగా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా గూడు కట్టుకున్నటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు.చంద్రబాబుకి జగన్మోహన్ రెడ్డి కి తేడా ఏమిటంటే చంద్రబాబు పచ్చి మోసగాడు, చెప్పినవేవీ కూడా చేయడం అలవాటు లేదు, మోసం చేయడంలో మాత్రం చాలా పెద్దమనిషి,జగన్మోహన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమారుడుగా ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధి సంక్షేమంపై దృష్టి పెట్టినటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలో ఆంజనేయ స్వామి గుడి వరకు అంబేద్కర్ విగ్రహం నుంచి కోటి రూపాయలు నిధులతో ఈ రోజు సిమెంట్ రోడ్డు వేయించుకొని ప్రారంభోత్సవాలు చేసినట్లు తెలిపారు.అదే విధంగా వవ్వేరు గ్రామ ప్రజల చాలా సంవత్సరాల నుండి కోరికసిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవం చేశారు అన్నారు. ఆ రోడ్డు గురించి ఎవరు కూడా పట్టించుకోలేదు మనం మార్కెటింగ్ ఫండ్స్ లో 80 లక్షల శాంక్షన్ చేయించి తారుతో రోడ్డు ప్రారంభోత్సవం చేశామన్నారు. బుచ్చి నగర పంచాయతీ వవ్వేరు పరిధిలో 38 లక్షలతో నిర్మించిన సచివాలయం భవనం కూడా ప్రారంభోత్సవం చేసుకున్న,అదే విధంగా వవ్వేరు టూ లో కూడా 43 లక్షల 60000 తో నిర్మించిన గ్రామ సచివాలయం ప్రారంభోత్సవం, మరో 55 లక్షలతో రెండు మూడు ఎనిమిది తొమ్మిది 11 వార్డులలో మొత్తం 17 సిమెంట్ లైన్లు పూర్తిచేసి ప్రారంభించామన్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ లో గడపగడపకు మన ప్రభుత్వం నిధులనుండి 57 లక్షలతో రెండు మూడు ఏడు ఎనిమిది 14 16 18 వార్డులలో 24 సిమెంట్ రోడ్లు పూర్తిచేసి ప్రారంభోత్సవాలు చేసుకున్నాం,, 15వ వార్డులో కింద సిమెంట్ సైడ్ లైన్స్ 50 లక్షలు శాంక్షన్ చేయించాం, శంకుస్థాపన చేసుకోబోతున్న నాలుగో 19 వార్డులలో 15వ ఆర్థిక సంఘం నిధులతో 23 లక్షల 88వేలతో సిమెంట్ రోడ్లు పూర్తి చేసాం, మొత్తం నగర పంచాయతీలో నాలుగు కోట్ల 48 లక్షల తో రోడ్లు డ్రైన్సు సచివాలయాలు ప్రారంభోత్సవాలు చేసి అభివృద్ధితో పరుగులు పెట్టించామన్నారు. బుచ్చి టౌన్ రూపు లేఖలు మార్చడంలో సహకరించిన వారికి నా ధన్యవాదాలు తెలియజేస్తా ఉన్న చాలామంది మాట్లాడుతున్నారు సెల్ఫీలకు దిగుతున్నారు పిచ్చోళ్లంతా పనికిమాలినోళ్లు అంత ఎక్కడో ఒక దగ్గరకు పోవడం ఏదో చిన్న ఇష్యూ తీసుకోవడం సెల్ఫీలో పెట్టడం ఈ గవర్నమెంట్ లో ఏమీ జరగడం లేదు,అని చెప్పి ప్రచారాలు చేస్తా ఉన్నారు. అభివృద్ధికి నిర్వచనం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలకు నిర్వచనం జగన్మోహన్ రెడ్డి తొమ్మిది సంవత్సరాలు ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చేశాడు, చంద్రబాబు ఈ రాష్ట్రంలో ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసాడు, చేసింది శూన్యం ప్రజలకు గాని రాష్ట్రాన్ని గాని ఉమ్మడి రాష్ట్రంలో గాని ఆయన చేసింది ఏమీ లేదు ఆయన కొడుకు కోట్లకు పడగలెత్తడం తప్ప అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు శూన్యం పేరుకేదో ఎలక్షన్స్ వస్తున్నాయి కాబట్టి రోడ్లమీదకి వచ్చి రకరకాల వేషాలు వేస్తూ ప్రగల్భాలు పలుకుతున్నారు. ప్రజల ఆశీర్వాదం జగన్మోహన్ రెడ్డి కి ఉంది ప్రజల మనసుల్లో జగన్మోహన్ రెడ్డి ఉన్నారు. జగన్మోహన్ రెడ్డి సహకారంతో ప్రజలకు సంక్షేమ పథకాల పేరుతో డైరెక్ట్ గా విజయవాడ నుంచి బటన్ నొక్కి పార్టీలు చూడకుండా రాజకీయాలే చేయకుండా ఫండ్స్ ఇచ్చినటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ వాళ్ళ మాదిరిగాచంద్రబాబునాయుడు మాదిరిగా మోసాలు చేయడం అబద్దాలు చెయ్యడు కూడా మా జగన్మోహన్ రెడ్డి కి తెలిసింది ఒకటే ఏ ప్రజలైతే ఆయన్ని ముఖ్యమంత్రి చేశారో ముఖ్యమంత్రిగా పట్టాభిషేకం చేశారో ఆ ప్రజలకు న్యాయం చేయడం మాత్రమే మా జగన్మోహన్ రెడ్డి కి తెలుసు అందుకే ఈరోజు ప్రజలందరూ కూడా పార్టీలకు అతీతంగా ఈ రాష్ట్రానికి మరల జగన్మోహన్ రెడ్డి గారే ముఖ్యమంత్రి కావాలని చెప్పి కోరుకుంటున్నారుముక్తకంఠంతో ఎక్కడికి వెళ్లినా గడపగడపలోనే పార్టీలు కతీతంగా పనిశించిన విషయం కూడా బయటపడింది అప్పటివరకు మాకు తెలియదు ఎమ్మెల్యేగా మా నాయకులు కానీ మా స్థానిక సంస్థలు ప్రజాప్రతినిధులకు గాని ఎవరికి తెలియదు. మేము ఎప్పుడైతే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమములో భాగంగా ఇంటింటికి వెళ్ళాము ఆరోజు మాకు తెలిసింది

జగన్మోహన్ రెడ్డి డైరెక్ట్ గా బటన్ నొక్కి ఇంత అమౌంట్ ఇచ్చి ఉన్నాడని చరిత్రలో నిలిచిపోయేది ఈ సంక్షేమ పథకాలు అనేవి భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఏ ముఖ్యమంత్రి చేయలేదు,..అది ఒక జగన్మోహన్ రెడ్డి గారికి దక్కింది ఈరోజు అందరూ ఒకటే పుత్రుడు అంట పవన్ కళ్యాణ్ అంట చంద్రబాబు అంట కేంద్రంకు పోయే ఢిల్లీకి పోయి వాళ్ళ కాళ్లు పట్టుకుంటున్నారు అలయన్స్ పెట్టుకుందామని వాళ్లేమో ఇంకా సమాధానం చెప్పలేదు రకరకాల ప్రయత్నాలు చేస్తా ఉన్నారు అసలు ఇప్పటివరకు నియోజకవర్గాల్లో కాండిడేట్స్ నే ఫైనలైజ్ చేసుకోలేదు. మా జగన్మోహన్ రెడ్డి గారు దూకుడుగా అన్నిటిలో ముందు ఉన్నారు కాండేట్స్ని కూడా డిసైడ్ చేసి మీరు ప్రజల్లోకి వెళ్ళమని చెప్పి పంపిస్తున్నాడు మీ దగ్గర ఎక్కడ ఉంది అది మీరు ముందు మీ పొత్తుల్లో మీ సీట్లు ఎవరెవరికి ఎన్నో తేల్చుకోండి చూద్దాం మీరు ఎంతమంది ఏకమైనా మీరందరూ ఒకటైన రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి గారి వైపు ఉన్నారు

# డబుల్ ఇస్మార్ట్ విడుదల తేదీ వాయిదా




టాలీవుడ్ డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ , రామ్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం 'డబుల్ ఇస్మార్ట్' బ్లాక్ బస్టర్ మూవీ ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ప్రముఖ బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ఈ సినిమాలో విలన్ పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వరుస్ అప్‌డేట్‌లను ఇవ్వగా ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. అయితే తాజాగా ఈ సినిమా విడుదల తేదీపై ఒక ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాను మొదట మార్చి 8న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విడుదల తేదీ వాయిదా పడినట్లు తెలుస్తుంది.

షూటింగ్ ఆలస్యం అవ్వడం అనుకున్న టైమ్‌కి పోస్ట్ ప్రోడక్షన్ పనులు పెండింగ్ ఉండడంతో ఈ సినిమాను జూన్ 14న విడుదల చేసేందుకు మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక ఈ సినిమాకు మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నాడు.

# చెన్నైలోనూ మయం అవుతున్న థియేటర్లు



హైదరాబాద్ నగరంలో ఇప్పటికే అనేక థియేటర్లను కూల్చేశారు. కమర్షియల్ కాంప్లెక్సులు వస్తున్నాయి. తాజాగా చెన్నై నగరంలోని ప్రముఖ సినిమా థియేటర్ కాంప్లెక్స్‌లలో ఉదయం కాంప్లెక్స్ఒకటి. ఈ థియేటర్ త్వరలోనే కాలగర్భంలో కలిసిపోనుంది. స్థానిక అశోక్ నగర్‌లో అశోక్ పిల్లర్, అశోక్ నగర్ మెట్రో స్టేషన్‌కు ఎదురుగా ఉన్న ఈ థియేటర్ కాంప్లెక్స్‌లో నాలుగు స్క్రీన్‌లు ఉన్నాయి. ఉదయం, సూర్యన్, చంద్రన్‌లను మొదట నిర్మించగా, ఆధునికీకరణ పేరుతో ఉదయం థియేటర్‌లోని బాల్కనీ భాగాన్ని మినీ ఉదయంగా మార్చారు. స్థానిక అన్నాశాలైలో దేవి కాంప్లెక్స్, ఎగ్మోర్‌లోని ఆల్బర్ట్ థియేటర్ కాంప్లెక్స్‌లకు ధీటుగా అశోక్ నగర్‌లో 1983లో ప్రారంభించిన ఉదయం కాంప్లెక్స్‌లో 41 యేళ్ళుగా ఎన్నో చిత్రాలను ప్రదర్శించి ప్రేక్షకులకు వినోదాన్ని అందించారు. అశోక్ నగర్ వాసులతో పాటు వడపళని, సైదాపేట, జాఫర్‌ఖాన్ పేట, కేకే నగర్, ఈక్కాడుతాంగల్, మాంబాళం, గిండి ప్రాంతాల్లోని ప్రేక్షకులకు ఈ కాంప్లెక్స్ ఎంతో అనువుగా ఉండేది. ఈ థియేటర్‌ను ఆరుగురు అన్నదమ్ములు నిర్మించారు. వీరంతా కలిసి థియేటర్‌ను విక్రయానికి పెట్టగా, 2012లో వీరిలో ఒక సోదరుడైన పరమశివం పిళ్ళై రూ. 80 కోట్లకు బిడ్డింగ్ వేశారు. ఈ థియేటర్ వేలానికి రాగానే ఫౌండర్స్ ఫ్యామిలీ నుంచి 53 మంది షేర్ హోల్డర్స్ తెరపైకి రావడంతో న్యాయపరమైన చిక్కులు ఉత్పన్నమయ్యాయి. ప్రస్తుతం ఈ సమస్యలన్నీ పరిష్కారం కావడంతో ఈ థియేటర్‌ను కూల్చివేసి బహుళ అంతస్తుల్లో నివాస భవన సముదాయంతో పాటు షాపులను నిర్మించనున్నట్టు వార్తలు వస్తున్నాయి.

# ఎన్టీఆర్ 'దేవర' రిలీజ్ డేట్ ప్రకటించిన చిత్రబృందం



జూనియర్ ఎన్టీఆర్, కొరటాల శివ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న మాస్ యాక్షన్ మూవీ దేవర ఈ ఏడాది దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. చిత్ర బృందం నేడు దేవర రిలీజ్ డేట్ అనౌన్స్ చేసింది. "భయంతో వణికించడంలో రారాజు... కట్లు తెంచుకున్న రాకాసి అలలా దూకేందుకు 2024 అక్టోబరు 10న వస్తున్నాడు" అంటూ దేవర టీమ్ వెల్లడించింది. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై నిర్మాణం జరుపుకుంటున్న ఈ చిత్రంలో ఎన్టీఆర్ సరసన జాహ్నవి కపూర్ కథానాయిక. ఇందులో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తుండడం విశేషం. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఆర్ఆర్ఆర్ తర్వాత ఎన్టీఆర్ నుంచి వస్తున్న చిత్రం కావడంతో దేవర కోసం అభిమానులు తహతహలాడుతున్నారు.

# మహేశ్, రాజమౌళి సినిమాలకు టైటిల్



సూపర్ స్టార్ మహేష్ బాబు తన తదుపరి సినిమా అగ్ర దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి తో చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకి ఇప్పటికే స్క్రిప్ట్ పని పూర్తయిందని రాజమౌళి తండ్రి, ఈ సినిమాకి కథా రచయిత అయిన విజయేంద్ర ప్రసాద్ పలు మీడియా ఇంటర్వ్యూ లో చెప్పిన సంగతి కూడా తెలిసిందే. ఈ సినిమా కథా నేపథ్యం ఒక అడ్వెంచర్ లా ఉంటుంది అని ఇంతకు ముందు రాజమౌళి చెప్పారు. మహేష్ బాబుతో చేస్తున్న సినిమా ఒక యాక్షన్ సినిమాగా ఉంటుందని, అది జేమ్స్ బాండ్ తరహాలో లేదా ఇండియానా జోన్స్ తరహాలో ఉంటుందని, అయితే అది భారతీయ సంస్కృతి ఆధారంగా నిర్మితమై ఉంటుందని రాజమౌళి ఇంతకుముందు ఒక మీడియా సంస్థలతో మాట్లాడుతూ చెప్పారు. ఈ సినిమా కోసమే ఈమధ్యనే మహేష్ బాబు జర్మనీ వెళ్లి కొన్ని రోజులు శారీరక శిక్షణ పొందిన సంగతి కూడా తెలిసిన విషయమే.

అయితే ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో ఈ సినిమా టైటిల్స్ గురించి వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ సినిమాకి రెండు పేర్లను అనుకుంటున్నట్టుగా అందులో ఒకటి 'మహారాజా' ఇంకోటి 'చక్రవర్తి' అని ఇలా వైరల్ అవుతున్నాయి. అన్ని భాషలకి ఇవే టైటిల్స్ ఖరారు చేసినట్టుగా వార్తలు వస్తున్నాయి.కానీ అధికారికంగా ఈ మహేష్ బాబు, రాజమౌళి సినిమా గురించి ఎటువంటి సమాచారం లేదు కానీ, రోజూ ఈ సినిమా గురించి కొన్ని వార్తలు మాత్రం సామాజికమాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఇప్పుడు ఈ సినిమా టైటిల్స్ గురించిన వార్తలు వైరల్ అవుతున్నాయి.

# అమెరికాలో చిరుకు సత్కారం



మెగా స్టార్ చిరంజీవికి భారత ప్రభుత్వం 'పద్మ విభూషణ్' ఇచ్చి సత్కరించింది. తెలుగు సినిమా పరిశ్రమలో అక్కినేని నాగేశ్వర రావు తరువాత పద్మ విభూషణ్ దక్కించుకున్నది ఒక్క చిరంజీవి మాత్రమే. ఇంతకు ముందు అంటే 2006 లో చిరంజీవికి అప్పటి భారత ప్రభుత్వం పద్మ భూషణ్ ఇచ్చి సత్కరిస్తే, ఇప్పుడు 18 సంవత్సరాల తరువాత పద్మ విభూషణ్ వచ్చింది. ఈ అవార్డు అధికారికంగా ప్రకటించిన తరువాత తెలుగు చలన చిత్ర పరిశ్రమకి చెందిన నటీనటులు, నిర్మాతలు, సాంకేంతిక నిపుణులు చిరంజీవి ఇంటికి వెళ్లి అతన్ని అభినందించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కొన్ని రోజుల క్రితం పద్మ అవార్డు గ్రహీతలు అందరికీ సన్మానం జరిపింది. అప్పుడు చిరంజీవికి కూడా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. చిరంజీవి ఇప్పుడు అమెరికా పర్యటన కోసమై తన భార్య సురేఖతో వెళ్లారు. అక్కడ పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ప్రతినిధి, ప్రముఖ నిర్మాత టీజీ విశ్వప్రసాద్ చిరంజీవిని కలిశారు. అక్కడ చిరంజీవికి ఒక చిరు సన్మానం చెయ్యాలని నిశ్చయించుకున్నారని తెలిసింది. చిరంజీవికి ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు వున్న సంగతి అందరికీ తెలిసిన విషయమే. అందుకని ఇప్పుడు అమెరికాలో చిరంజీవికి పద్మవిభూషణ్ వచ్చిన సందర్భంగా విశ్వప్రసాద్ ఒక సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్టుగా తెలిసింది.

# 1న వస్తోన్న ఆపరేషన్ వలంటైన్


## - విడుదలకు పలు చిన్నచిత్రాల క్యూ



మార్చి 1న థియేటర్లలోకి రావడానికి తెలుగు సినిమాలు చాలా క్యూ కడుతున్నాయి. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, మానుషీ చిల్లర్ జంటగా నటించిన 'ఆపరేషన్ వేలంటైన్' విడుదల కానుంది. వెన్నెల కిశోర్ హీరోగా తెరకెక్కిన కామెడీ స్పై థ్రిల్లర్ 'చారి 111' కూడా ఆ రోజే రానుంది. వీటితో పాటు అనసూయ ఓ పాత్రలో నటించిన 'రజాకార్', శివ కందుకూరి 'భూతద్దం భాస్కర్ నారాయణ' సినిమాలు ఉన్నాయి. ఇప్పుడీ లిస్టులో మరో చిన్న సినిమా చేరింది. 'రాధా మాధవం' సైతం ఆ రోజు విడుదల కానుంది. వినాయక్ దేశాయ్ హీరోగా రూపొందిన పల్లెటూరి ప్రేమకథా చిత్రం 'రాధా మాధవం'. అపర్ణ దేవి హీరోయిన్. దాసరి ఇస్సాకు దర్శకత్వం వహిస్తున్నారు. గోనల్ వెంకటేష్ నిర్మాత. ఈ చిత్రానికి కథ, మాటలతో పాటు పాటలను కూడా వసంత్ వెంకట్ బాలా అందించారు. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి అయ్యాయి. మార్చి 1న చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు దర్శక నిర్మాతలు చెప్పారు. రాధా మాధవం' ప్రచార చిత్రాలు, పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించిందని చిత్ర బృందం సంతోషం వ్యక్తం చేసింది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి యు/ఎ సర్టిఫికెట్ ఇచ్చింది. చక్కని సందేశాత్మక చిత్రం తీశారని సెన్సార్ సభ్యులు ఇచ్చిన ప్రశంసలు తమకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చాయని వారు పేర్కొన్నారు. 'రాధా మాధవం' సినిమా ఫస్ట్ లుక్‌ను కొన్ని రోజుల క్రితం రాజ్ కందకూరి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 'హీరోగా వినాయక్ దేశాయ్ రెండో చిత్రమిది. ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తుంటే... మంచి పల్లెటూరి ప్రేమకథ చూడబోతున్నామని ఫీలింగ్ కలిగించింది. మన ప్రేక్షకులు చిన్నా పెద్దా అని తేడాలు చూడరు. కంటెంట్ బాగుంటే చిన్న చిత్రాలను కూడా ఆదరిస్తారు. ఈ సినిమాను కూడా ఆదరిస్తారని ఆశిస్తున్నా' అని చెప్పారు. తమను ఎంకరేజ్ చేస్తున్న రాజ్ కందుకూరికి హీరో వినాయక్ దేశాయ్ కృతజ్ఞతలు చెప్పారు. వినాయక్ దేశాయ్, అపర్ణా దేవి జంటగా నటించిన ఈ సినిమాలో మేక రామకృష్ణ, జయ ప్రకాష్, ప్రియ, నవీన్, రవి శివతేజ, సుమన్, రాచర్ల లాస్య, ధనుష్ ఆచార్య, రాచర్ల మహేష్, శ్రీకాంత్ పర్కాల, సతీష్ కొల్లిపల్లి, శ్రీను, అడెపు మణిదీప్, చిరంజీవి, కామనగరి జ్యోతి, సురభి శ్యామల ప్రధాన తారాగణం. ఈ చిత్రానికి నిర్మాత: గోనాల్ వెంకటేష్, దర్శకత్వం: దాసరి ఇస్సాకు, కథ - మాటలు - పాటలు: వసంత్ వెంకట్ బాలా, సంగీతం : చైతు కొల్లి, ఛాయాగ్రహణం: తాజ్ జీడీకే, కూర్పు: కె. రమేష్, పోరాటాలు: రాబిన్ సుబ్బు

# నకిలీ వైద్యులపై చర్యలేవి?

- పేరొకరిది - వైద్యం మరొకరిది
- నకిలీ వైద్యుల ఉచ్చులో ప్రాణాలు కోల్పోతున్న అమాయకులు
- చిన్న సమస్య అయినను భారీ చికిత్సలు
- భారీగా ఆంటిబయాటిక్స్ వాడటంతో కొత్త ఆరోగ్య సమస్యలు
- కనీస విద్యార్హతలు లేని వారు వైద్యులే
- గ్రామీణ ప్రాంతాలే నకిలీ వైద్యులకు ఆయువు పట్టు





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వైద్యవృత్తి పూర్తిగా వ్యాపారమయమై పోవడంతో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. నేడు కనీస అర్హతలు లేని వారు ఎంతోమంది వైద్యులుగా చలామని అవుచు ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుచున్నారు. ముఖ్యంగా మందుల షాపుల్లో, ప్రముఖ వైద్యుల వద్ద కొంత కాలం పనిచేసిన వారు వెంటనే వైద్యుల అవతారం ఎత్తి మిడిమిడి జ్ఞానంతో చికిత్సలు చేస్తు ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నారు.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలపై దృష్టి సారించి తమ చికిత్సలతో ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కోట్లు గడిస్తున్నారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకు సైతం అత్యంత శక్తి వంతమైన మందులతో చికిత్సలు చేస్తు వ్యాధి నిరోదక శక్తిని హరిస్తున్నారు. ఇదిలా ఉండగా తమ క్లీనిక్ లపై పెద్ద డాక్టర్ ల పేర్లతో బోర్డులు పెట్టుకొని లోపల చికిత్సలు చేసేది మాత్రం కనీసం విద్యార్హతలు లేని నకిలీ డాక్టర్లు. వీరు చేసే చికిత్సలు ఒక ఎత్తు కాగా మరికొందరు నకిలీలు నర్సింగ్ హోమ్స్ నిర్వహిస్తు ఆపరేషన్లు, అభార్షన్లు చేస్తు జనాలను నిలువున దోచుకుంటున్నారు. నకిలీ డాక్టర్ల భాగోతం నెమ్మదిగా పల్లెల్ల నుండి పట్టణాలకు పాకి స్లమ్ ఏరియాలలో క్లీనిక్ లు తెరిచి ప్రజల ప్రాణాలపై ప్రయోగాలు చేస్తు డబ్బు దండుకుంటున్నారు. అలాగే రక్త పరీక్షలు, ఎక్స్ రే వంటి వాటిపై ఎలాంటి అనుభవం లేకున్నను ఎక్స్ రే, ల్యాబ్ ఓనర్లతో కుమ్మక్కై అవసరం లేకున్నను రక్త పరీక్షలు, ఎక్స్ రే వంటివి చేయిస్తు కమీషన్లు దండుకుంటున్నారు. తమ చికిత్సలతో రోగుల పరిస్థితి విషమిస్తే పెద్ద ఆస్పత్రులకు తరలించి చేతులు దులుపుకుంటున్నారు. ఇదిలాఉండగా గ్రామీణ ప్రాంతాలలో ప్రాతాలలో దుఖణాలు తెరచిన నకిలీ డాక్టర్లు నగరంలోని కార్పోరేట్ ఆస్పత్రులతో కమ్మక్కై చిన్న చిన్న వ్యాధులకు గురైన వారిని కార్పోరేటు ఆస్పత్రులకు తరలించి లక్షలకు లక్షలు ఖర్చు చేయించి భారీగా కమీషన్లను దండుకుంటుండడం గమనార్హం. వైద్యరంగంలో నకిలీ వైద్యుల ఆగడాలు హెచ్చుమీరుతున్నను సంబందిత పర్యవేక్షణ సిబ్బంది మాత్రం మొద్దు నిద్రను నటిస్తున్నారు.

నేడు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన కనీస విద్యార్హతలు లేని వ్యక్తులు వైద్యులుగా చలామని అవుతుంటే వైద్యశాఖ ఉన్నతాధికారులు ఎందుకు స్పందించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నకిలీ వైద్యులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు



# ఏసీబీకి చిక్కిన నల్గొండ ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్

- ఒక్కొక్కరి తిమింగలాలను బయటకు తీస్తున్న ఏసీబీ అధికారులు

**నల్లగొండ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ శాఖలో అవినీతి త్రిమింగళాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. కొన్ని సంవత్సరాల నుండి అవినీతికి మరిగిన అధికారులపై అవినీతి నిరోధక శాఖ ఉక్కు పాదం మోపుతుంది.మరో అవినీతి తిమింగలం ఏసీబీ వలకు చిక్కింది. నల్గొండ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ లంచం తీసుకుంటూ శుక్రవారం ఏసీబీ అధికారులకు చిక్కారు. ఔషధాల టెండర్ కోసం వెంకన్న అనే వ్యాపారి నుంచి సూపరింటెండెంట్ లచ్చునాయక్ డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ క్రమంలో పక్కా ప్లాన్ తో వెంకన్న నుంచి లచ్చునాయక్ ఆయన నివాసంలో డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రికి గత రెండేళ్లుగా ఔషధాలు సరఫరా చేస్తున్నట్లు వ్యాపారి వెంకన్న తెలిపారు. కొన్నాళ్లుగా సూపరింటెండెంట్ 10 శాతం కమీషన్ తీసుకుంటున్నారని ఇటీవల అధిక శాతం కావాలని డిమాండ్ చేసినట్లు వెల్లడించారు. నెల రోజుల క్రితం రూ.లక్ష ఇవ్వగా 4 రోజుల క్రితం మరో రూ.3 లక్షలు డిమాండే చేశారని చెప్పారు. అడిగిన డబ్బులు ఇవ్వకుంటే టెండర్లు పిలిచి బయటి వారికి ఇస్తామని బెదిరించినట్లు పేర్కొన్నారు.

డబ్బులు కట్టలేక ఏసీబీ డీఎస్పీని సంప్రదించగా వారి సూచన మేరకు శుక్రవారం ఉదయం సూపరింటెండెంట్ కు డబ్బులు ఇచ్చానని చెప్పారు. అదే సమయంలో ఆయన్ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెండ్ గా పట్టుకున్నారని వెంకన్న వివరించారు.

# సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవు: ఏఎస్ఓ బాలరాజ్

- ఉప్పల్ సర్కిల్ పరిధిలో రేషన్ షాపుల నిర్వహణపై తనిఖీలు
- రేషన్ కార్డ్ వినియోగదారులకు ప్రతి నెల కోట కచ్చితంగా ఇవ్వాలి







నాచారం (ప్రశ్న న్యూస్) రేషన్ షాపు నిర్వహణ సిబ్బంది సమయపాలన పాటించకుంటే శాఖపరమైన చర్యలు తప్పవని ఉప్పల్ ఏ ఎస్ ఓ బాలరాజ్ హెచ్చరించారు. ప్రజాప్రశ్న దినపత్రికలో 14 బుధవారం నాడు అస్తవ్యస్తంగా రేషన్ దుకాణాల నిర్వహణ కథనంపై యేసు స్పందించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఓ బాలరాజ్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు అందరూ తప్పకుండా ప్రభుత్వం నిర్ణయించిన సమయాపాలన పాటించాలని ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు తప్పకుండా రేషన్ సరుకులు ప్రజలకు అందించాలని ప్రతి రేషన్ కార్డు పైన ప్రభుత్వం ఇచ్చిన కోటాను ప్రజలకు అందించాలని గోధుమలు కూడా కార్డు 5 కిలోల చొప్పున ఇవ్వాలని సూచించారు. కొంతమంది రేషన్ డీలర్లు సమయపాలన పాటించడం లేదని అలాంటి వారిపై శాఖ పరిమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ప్రజలకు ఇబ్బంది అయితే సమస్యలు సివిల్ సప్లై అధికారుల దృష్టికి తీసుకోరావాలని సూచించారు.



## మల్లన్న ఆలయానికి మొదటిసారిగా

# బంగారు రథం విరాళం

- అందించినవారు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి





**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)** శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి, అమ్మవార్లకు నెల్లూరు రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి దంపతులు స్వర్ణరథాన్ని విరాళంగా అందజేశారు ఆలయ అర్చకులు, వేదపండితులు స్వర్ణరథానికి ఆలయ రాజగోపురం వద్ద సంప్రోక్షణ,ప్రారంభోత్సవ ప్రత్యేక పూజాధికాలు నిర్వహించి అనంతరం ప్రధానాలయం నుంచి నందిగుడి వరకు స్వర్ణరథోత్సవం నిర్వహించారు స్వర్ణరథ సమర్పణ కార్యక్రమంలో దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ,శ్రీశైలం ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి పాల్గొన్నారు. బంగారు రథం విలువ 11 కోట్ల ఉంటుందని దాతల ద్వారా తెలుస్తోంది 23.6 అడుగుల ఎత్తుతో తయారు చేసిన స్వర్ణరథం మధ్యలో పార్వతీ పరమేశ్వరులు, గణపతి, కుమారస్వామి మూర్తులు, దిగువ భాగంలో బ్రహ్మమూర్తులు కొలువై ఉన్నారు అయితే శ్రీశైల దేవస్థానానికి ఇప్పటికి వరకు వెండి రథోత్సవం మాత్రమే ఉండేది అది కూడా సోమవారం శ్రీస్వామి అమ్మవార్లకు ఆలయంలో వెండి రథోత్సవం నిర్వహించేవారు ఇకపై శ్రీ స్వామి అమ్మవార్లు స్వర్ణ రథంపై భక్తులను అనుగ్రహిస్తూ స్వర్ణరథోత్సవంపై విహరిస్తూ భక్తులను అనుగ్రహించనున్నారు.


# నాణేలపై రామ్‌లల్లా, అయోధ్య ఆలయ చిహ్నాలు

- అయోధ్య రాముడి పేరిట నాణేలు విడుదల
- విడుదల చేసిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం మూడు సావనీర్ నాణేలను విడుదల చేశారు. ఇందులో బాల రామయ్య, అయోధ్యలోని రామజన్మభూమి ఆలయం థీమ్ ఆధారంగా ఒకటి. సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన 19వ స్థాపన కార్యక్రమంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అయోధ్యలోని రామ్ లల్లా , రామ జన్మభూమి దేవాలయం థీమ్‌తో కూడిన మూడు స్మారక నాణేలను ఆవిష్కరించారు. బుద్ధుని జ్ఞానోదయం అయిన స్థాప జ్ఞాపకార్థం ద్వి-లోహ కవచమైన సావనీర్ నాణేన్ని, భారతదేశంలో అంతరించిపోతున్న జంతువుల్లో భాగంగా ఖడ్గమృగం ఉన్న మరొక నాణెం.. ఇలా మొత్తం మూడు నాణేలను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్థిక మంత్రి నిర్మలమ్మ మాట్లాడుతూ..స్మారక స్టాంపులు లేదా నాణేలు తీసుకున్న ఇతివృత్తాలు ఆకట్టుకునే విధంగా ఉంటున్నాయని చెప్పారు. అంతేకాదు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలు, పర్యావరణ ఆందోళనలు, దివ్యాంగులకు సంబంధించిన ఆందోళనలను తెలుసుకోవాలని సూచించారు. ఇలాంటి నాణేలు బహుమతిగా ఇవ్వడానికి విలువైన వస్తువులుగా మారడానికి తగినంత ఆకర్షణీయంగా మారతాయని పేర్కొన్నారు.అయితే నాణేలు, స్టాంపులను సేకరించడానికి ఇష్టపడే వ్యక్తులకు ఈ స్మారక వెండి, ఆక్సిడైజ్డ్ మెటల్ నాణేలను సెక్యూరిటీ ప్రింటింగ్ %ఁ% మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారిక వెబ్‌సైట్ నుండి నామమాత్రపు ధరకు కొనుగోలు చేయవచ్చు. కాగా.. గత నెలలో అయోధ్య బాలరాముడి ఆలయ ప్రాణప్రతిష్ట జరిగింది. ప్రధాన మోదీ చేతులమీదుగా ఈ మహోత్తర ఘట్టం పూర్తయింది. బాలరాముడి విగ్రహాన్ని ప్రత్యేకంగా తయారు చేయించారు. విగ్రహానికి పాలు, నీరు, గంధం, కుంకుమ ఎన్ని పూసినప్పటికీ చెక్కు చెదరకుండా ఉండేలా రూపొందించారు. అంతేకాదు.. వాటర్ ప్రూఫ్ కారణంగా ఈ విగ్రహంపై ఎలాంటి ప్రభావం ఉండదు. ఎలాంటి వాతావరణంలోనైనా ఈ విగ్రహం అంతే బలంగా ఉంటుంది. వేల సంవత్సరాలుగా ఈ విగ్రహం భద్రంగా ఉంటుంది. బాల రాముడు తామరపువ్వుపై నిలబడి ఉన్నట్లుగా విగ్రహం ఏర్పాటు చేశారు. చిన్ననాటి రాముడు ఎలా ఉన్నాడో భక్తులకు తెలియజేస్తుంది. కర్నాటకకు చెందిన అరుణ్ యోగి రాజ్ అనే శిల్పి విగ్రహాన్ని రూపొందించారు.

# వీలైనంత ఎక్కువ మంది పిల్లల్ని కనండి

- రష్యా మహిళకు పుతిన్ సూచన



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** రష్యా ప్రజలు ఎక్కువ మంది పిల్లలను కనాలని అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కోరారు. దేశం యొక్క జాతి మనుగడ కోసం రష్యన్ కుటుంబాలు కనీసం ఇద్దరు పిల్లలను కలిగి ఉండాలన్నారు. అలాగే, దేశం అభివృద్ధి చెందాలంటే ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలను కలిగి ఉండాలని ఆయన తెలిపారు. రష్యన్లు తమ గుర్తింపును కాపాడుకోవాలంటే కుటుంబానికి కనీసం ఇద్దరు నుంచి ముగ్గురు పిల్లలను కలిగి ఉండాలని యూరల్స్ ప్రాంతంలోని ట్యాంక్ ఫ్యాక్టరీలోని కార్మికులతో పుతిన్ చెప్పారు. ఒక నివేదిక తెలిపిన వివరాల ప్రకారం.. రష్యాలో జననాల రేటు 1990ల నుంచి నిరంతరం పడిపోతోంది. అదే సమయంలో, ఉక్రెయిన్- రష్యా మధ్య గత ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభమైన యుద్ధం నుంచి దేశంలో మూడు లక్షల మందికి పైగా మరణించారు. రాబోయే దశాబ్దాల్లో రష్యా జనాభాను పెంచడమే మా లక్ష్యం అని అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మాటలలో స్పష్టమైంది. రెండు సంవత్సరాల క్రితం ఉక్రెయిన్‌లో యుద్ధం ప్రారంభించినప్పటి నుంచి చాలా మంది రష్యన్లు మరణించారు. ఇది మాత్రమే కాదు ఈ యుద్ధానికి రావాల్సిందిగా దేశంలో పురుషులకు సైన్యం ఆదేశాలు జారీ చేయడంతో భయంతో వేలాది మంది ప్రజలు దేశం విడిచి పెట్టి వెళ్లి పోతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588